ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

Entered

స్నేహ

ఆగస్టు 01, 2010

స్నేహ బంధము....
ఎంత మధురము...

హ్యాపీ బర్త్‌డే

(2010 ఆగస్టు 1 నుంచి 2010 ఆగస్టు 7 వరకు)

కె. నాగలక్ష్మీసాయి
4సం॥, ఆగస్టు-2006
సుభాషిణి-రఘుథరెడ్డి
జంగంగుంట్ల-ప్రకాశం

మోక్షసాయి(నాని)
2సం॥,ఆగస్టు-4
సృజనాక్రాంతి-చెన్నకేశవులు
కావలి-నెల్లూరు

ఎం. సుహారిక
1సం॥, ఆగస్టు-4
దివ్యభారతి-సునీల్
ప్రత్తిపాడు-గుంటూరు

జి. అభినవ్
2సం॥, ఆగస్టు-2008
రాణి-రఘు
ముదివెన్-మ॥నగర్



కె. రిషితశ్రీజ
4సం॥, ఆగస్టు-1
అమరేశ్వరి-గాంగేయుడు
నూజివీడు-కృష్ణా

కె. సంకేత్
10సం॥, ఆగస్టు-5
మాలతి-మల్లికార్జున్
సదాశివపేట్-మెదక్

అవర్ణ
ఆగస్టు
పద్మావతి-బాలనాగయ్య
మార్కాపురం-ప్రకాశం

వై. హేమంత్
ఆగస్టు
కల్పన-రాజు
సికింద్రాబాద్

స్పందన
10సం॥, ఆగస్టు-2000
అనురాధ-వెంకటేష్
సుందరయ్యకాలనీ-నెల్లూరు

బి. సహస్ర
4సం॥, ఆగస్టు-2006
అనిత-సురేంద్రరెడ్డి
పెనుమాక-గుంటూరు

వై. తేజస్
1సం॥, ఆగస్టు-2009
నాగమణి-తిరుపతి
కృష్ణలంక-కృష్ణా

ENTERED

మనలో మాట

మహిళా స్వాతంత్ర్యం

ఆగస్టు నెల వచ్చిందంటే- కొత్తగా స్వాతంత్ర్యం వచ్చినట్టు ఉంటుంది స్కూలు పిల్లలకి. బహుశా స్వాతంత్ర్యపు ఆనందాన్ని ఇప్పటికీ కొత్తకొత్తగా ఉంచటంలో ఆ భావి భారత పౌరులదే కీలకపాత్ర. ఆగస్టు 15 అంటే- పిల్లలకి ఎగిరే మువ్వన్నెల జెండా కన్నా ముందే చాక్లెట్లూ, బిస్కట్లూ, ఆటల పాటల పోటీలూ, ప్రైజులూ గుర్తుకొస్తాయి. ఈ పోటీల కారణంగా వారికి తరగతి గదులనుంచి కాస్త స్వేచ్ఛ, స్వాతంత్ర్యం దొరుకుతాయి.

ఆగస్టు 15కి వేదికలెక్కి మాట్లాడడం నాయకులకు మహా ఆనందంగా ఉంటుంది. ఆ తరుణంలో... తమను తాము స్వాతంత్ర్య ఉద్యమ యోధులకు వారసులుగా భావించుకోవచ్చు. స్వరాజ్యం తామే తెచ్చినంత గొప్పగా ఉపన్యాసాలు దంచవచ్చు. త్యాగాలు చేయాలని, బాధలూ భారాలూ భరించాలని జనానికి నూరిపోయటానికి ఇంతకుమించిన సందర్భం మరొకటి ఉండదు.

'*స్వాతంత్ర్యం వచ్చెనని సభలే చేసి - సంబరపడగానే సరిపోదోయి*' అన్న శ్రీశ్రీ హితబోధ చివరాఖర్లో గుర్తుకొస్తుంది. ఇప్పటికీ త్యాగాలు ఎవరు చేస్తున్నారో, కోట్లు ఎవరు కూడబెడుతున్నారో మననం చేసుకుంటే ఒళ్లు మండిపోతుంది. స్వాతంత్ర్యం ఎవరికి వచ్చింది? ఎవరికి రాలేదు? ఎలా అయితే వచ్చినట్టు? ఎలా కాకుంటే రానట్టు? అన్నదాని మీద గతంలో చాలా చర్చోపచర్చలు జరిగాయి. 'అర్ధరాత్రి ఆడది ఒంటరిగా తిరగగలిగిన నాడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు' అని ఒక పెద్దాయన గొప్ప నిర్వచనం చెప్పాడు. పట్టపగలే మహిళలపై దాడులూ, దౌర్జన్యాలూ జరిగిపోతున్నాయి 63 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో! ఈ నిర్వచనం ప్రకారం చూస్తే- నిజమైన స్వాతంత్ర్యం ఇంకా రానట్టే లెక్క!

ఆడామగా సర్వసమానం అని రాజ్యాంగంలో రాసుకొని కూడా చాలా ఏళ్లు గడిచిపోయాయి. అయినప్పటికీ, మహిళలకు చట్టసభల్లో 33 శాతం చోటివ్వటానికి ఇప్పటికీ అనేక అడ్డంకులూ అవరోధాలూ! 'ఇవ్వటానికి మేము సిద్ధం... మిగతావాళ్లే అడ్డం!' అని ఎప్పటికప్పుడు అధికార పక్షం ఫోజు పెడుతూ ఉంటుంది. పువ్వు పార్టీ కూడా వంత పాడుతుంది. పార్టీలు వ్యతిరేకించినా, జనం నిరసించినా గతంలో ఎన్ని ప్రజా వ్యతిరేక బిల్లులను పాలకపక్షం ప్రవేశపెట్టలేదు? ఆమోదించలేదు? అణు ఒప్పందంపై చూపిన శ్రద్ధలో అణుమాత్రమైనా మహిళాబిల్లుపై చూపరు. చిత్తశుద్ధి లేని అవకాశవాద రాజకీయాలే దీనికి కారణం.

ఆగస్టు 15 పిల్లల మిఠాయి పండగగానే మిగలకుండా ఉండాలంటే- అందరికీ స్వాతంత్ర్య ఫలాలు అందాలి. మహిళలు చట్టసభల్లో కలియతిరిగే రోజులు రావాలి. అప్పుడది మరొకసారి స్వాతంత్ర్యం వచ్చినంత సంబరం!

★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	6
తెల్సా	...	7
సినిమా కబుర్లు	...	8
విజేత	...	10
రుచి	...	11
అట్టమీది కథ	...	14
కొత్త పుస్తకాలు	...	17
కథ	...	18
నవ్వుల్ పువ్వుల్	...	21
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4
గదర్ గాథతో తొలి కదలిక

తెలుసుకుందామా ... 12
కేరళలో... అందరికీ ఆరోగ్యం

వికాసం ... 20
పోలిక ఏల!



చివరికి మిగిలింది ఆమె నటనే

సావిత్రికి 'చివరికి మిగిలింది' ఆమె నటనా, విశిష్టతే. వెళ్లిరావోయి ఒకసారి బ్యాంకాక్‌కు అన్నారు బాగుంది. మాటల కోటలు కట్టి పంపేవారి పదిమంది పేర్లు వేయొచ్చు కదా.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

హర్షిత బావుంది

ఈ సంచికలో 'అట్టమీది కథ'గా 'కులం కాటు... ఖాప్ వేటు' రచన ఆలోచింపచేసింది. కల'రింగు' చిత్రాలు నిజంగా అదిరాయి. నవ్వుల్ పువ్వుల్ హాయిగా నవ్వింపచేశాయి. సావిత్రి నటనా వైదుష్యాన్ని జ్ఞాపకాల మాలగా అందించిన కొండల్‌రెడ్డి గారికి ధన్యవాదాలు. 'వికాసం' రచన ద్వారా పెద్దలు తమ అభిప్రాయాలను పిల్లల మీద బలవంతంగా ఆపాదించకుండా... వారి మనసెరిగి మసలాలని మా కవగతమైంది. 'చూద్దామా' ద్వారా బ్యాంకాక్ విశేషాలన్నీ సవివరంగా తెలుసుకున్నాం. 'హర్షిత' కథ బావుంది. తెల్సా విశేషాలయిన... కరెంటు కారు, పచ్చబొట్టు పిచ్చి, పాముల దొంగ, కందలరాణి.. అంశాలన్నీ వేటికవే గమ్మత్తుగా వున్నాయి..."బాల నేస్తాలు" పేజీల్లో విభిన్న అంశాలన్నీ అలరించాయి. 'మనలోమాట' ఆషాఢమాసం కాదు గ్రహణం విశేషాలు సుస్పష్టమయ్యాయి. ఏంటో ఆషాఢభూతుల్ని దూరంగా పెట్టాల్సొస్తే ప్రజాస్వామ్యం ఉనికికే ముప్పు వాటిల్లదూ?!!

నేమాన సుభాష్‌చంద్రబోస్.
శ్రీకాకుళం.

చూడాలనిపించింది

జులై 18 సంచికలో బ్యాంకాక్ విశేషాలు అలరించాయి. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ "అహింసో పరమధర్మః" అన్న బుద్ధుని బోధనకు నిలయం. కోరికలు తీర్చే బ్యాంకాక్ మునాంగ్ రాతి స్థంభం, రాజ ప్రాసాదాలు, ఉత్సవాలు, స్వర్ణనౌక, బౌద్ధాలయాల విషయాలు చదివిన తర్వాత బ్యాంకాక్ ఒక్కసారైనా చూడాల్సిందే అనిపిస్తోంది.

ఆచార్య నూతినారాయణరావు,
హైదరాబాద్.

'కులం కాటు ఖాప్ వేటు' బావుంది

ఆదివారం ప్రజాశక్తి స్నేహలో ప్రచురించిన అట్టమీద కథ వ్యాసం బాగుంది. భారత దేశంలో ఇలాంటి సంఘటనలు జరగడం మన దురదృష్టకరం. వ్యక్తి భావ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు గొడ్డలిపెట్టు. మూఢనమ్మకాల ముసుగులో పాత ఆచారాలు, సాంప్రదాయాల మాటున గుడ్డి నమ్మకాలతో కొందరు స్వార్థపరులు సాగిస్తున్న ఆటవిక న్యాయమే ఈ గౌరవ హత్యలు. హర్యానా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, చత్తీస్‌ఘడ్ ..... వంటి రాష్ట్రాల్లోనూ ఇదే తంతు. కులాంతర, మతాంతర, వర్ణాంతర పెళ్లిళ్లకు ఇది పెద్ద శాపం. కొందరు స్వార్థపరులు తమ ఉనికిని కాపాడుకోడానికి చట్టాలను వారి చుట్టాలుగా భావించి అధికారుల అండదండలతో సాగిస్తున్న మారణకాండకు ఇది సాక్షి. ఈ దురహంకారానికి బలైనవారు కులదీప్-మోనిక, యోగేష్-బనాజీ, సుంకర శ్రీనివాస్ - స్వప్నారెడ్డి. కర్నల్ కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనది. మనోజ్ - బాబ్లీ హత్యకు కారణమైన కుల పెద్దలలో ఏడుగురిలో ఐదుగురికి ఏడేళ్ల శిక్ష విధించింది. ఈ తీర్పు అందరికీ గుణపాఠం రావాలి. తప్పు చేస్తే శిక్ష తప్పదు. ఈ నిజం అందరూ తెలుసుకోవాలి.

డి.వై. రాజు, గణపవరం.

'...ఖాప్ వేటు' తెలిసింది

హర్యానా, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఖాప్ పంచాయితీల తీర్పుల వల్ల ప్రేమించి పెళ్లి చేసుకున్న కులాంతర దంపతులపై పరువు హత్యలు అమలవుతున్నాయి. కులాంతర వివాహం చేసుకున్న దంపతులను అన్నా చెల్లెళ్లుగా బతకమని తీర్పు చెప్తున్నారు. గ్రామ బహిష్కరణ చేస్తున్నారు. 'కులం కాటు... ఖాప్ వేటు' వ్యాసం ద్వారా అనేక విషయాలు తెలియజేసినందుకు అభినందనలు.

టి. శ్రీరామ్మూర్తి, గాజువాక.

మంచి ముత్యాల మూట

జులై 18 ఆదివారం అనుబంధం సర్వాంశ శోభిత సమ్మిళితం. నవ్వుల పువ్వుల వానజల్లు, వాహ్ అనిపించే నోరూరించి కవ్వించే కమ్మని వంటలు, పదాక్షర సాహితీ కవిత్వపు సంబరం. సినీ నటమయ తెలుగింటి అందాల ఆడపడుచు తెలుగు చిత్రసీమలో ధ్రువతార, అలనాటి మహానటి సావిత్రి జీవిత విశేషాల సంబరాల వివరణను మాకందించి ఎంతో ఆనందాన్ని,



మరువరాని అనుభూతిని ఇచ్చినందుకు అభివందనాలు. ఈ వారం చూద్దామాలో బ్యాంకాక్ అందాల నందనవనం వెలుగుల లోకంలో పయనించినట్లుంది. తెల్సా విశేషాలు బాగున్నాయి. రుచి వంటకాలు నచ్చాయి.

టి.వి.డి.ఎన్.సీతారామారావు,
విజయవాడ.

సంచికకే హైలెట్

ఈవారం స్నేహలో 'చిరకాలం మిగిలిన సావిత్రి నటన' గుర్చి, ఆమె చిత్ర రంగ ప్రవేశం గురించి తెలుసుకున్నాం. బ్యాంకాక్ నగర విశేషాలు, అక్కడి ఆయలయాల గురించి సవివరంగా అందించారు. అట్టమీది కథ ప్రతి వారిని ఆలోచింపజేసేదిగా వుంది. హర్షిత కథ సంచికకే హైలెట్‌గా నిలిచింది. బాల నేస్తాలు పేజీ బావుంటుంది.

కామిడి సతీష్ రెడ్డి, పరకాల.

★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...

ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు...
సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

☞ **ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:**

CHENNAI:
044-42121947
హలో: 0-9789099589

లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని **SMS** చేయండి

చెన్నై ఫోన్ నెంబరుకు చేసినా తెలుగులోనే మాట్లాడతారు. యస్.టి.డి. చార్జీలు ఇప్పుడు నామమాత్రమే కనుక మీ పూర్తి పేరు, ఇంటి నెం. ఊరి పేరు, పిన్‌కోడ్‌లను తెలియజేసి రూ.1000/-ల కు వి.పి.పి. ద్వారా పంపమని ఫోన్ ద్వారా తెలపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి కోర్స్ పేకెట్ పొందగలరు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE ™

AWARD WINNER

No.76 (TLCD), Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్, ఫ్రీ సి.డి. మరియు మెమరీ కోర్స్ ఇవన్నీ మొత్తం కలిపి వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు మొత్తం రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

.... Pin Code: [ ]

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **KARIMNAGAR:** Vinayaka Degree College, Beside Canara Bank.**Cell:**93924 17745, 90304 55603. ● **SURYAPET:**D.No.2-263/1, Near: Mahatma Gandhi Statue, K.K.Road. **Cell:**92469 65030. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:**94409 11478.● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex , **Cell:**98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:**9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:**228800, **Cell:**9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:**232502.**Cell:**98852 81530, 9052180134. ● **NANDIKOTKUR:** D.NO.16-59B,College Road,**Cell:**93904 44252,98494 92298. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:**93916 44633, 98855 12384.● **KURNOOL: Shop** No.C-45, RMK Plaza,OPP: Kalukura Hotel. **Cell:**99855 01587. ● **DHONE:**Opp: Raja Theatre, Kothapeta, **Cell:**93904 95239 ,99480 32431 ● **HINDUPUR:**II Floor, Karnataka Bank Upstairs, Opp:Parigi Bus Stand, **Cell:**98495 96842,93472 21617● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:**93473 53709,92900 91456.

కె.వి.ఆర్ ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు 93466 54210 నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.

స్ఫూర్తి

- కె. ఆనందాచారి,
సాహితీ స్రవంతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



గదర్ గాధతో తొలి కదలిక

"అర్ధాకలితో అలమటించిపోతున్న నా రైతు రక్తమాంసాలతో నిర్మించబడ్డ ఈ బ్రిటీష్ సామ్రాజ్యానికి తొత్తునవడానికి నేను చదువ వలెనా? పీడితులయిన నా రైతు సోదరులను శాశ్వత దాస్యానికి గురి చేయవలసిందేనా? నేనెన్నటికీ అట్లా చేయను. బ్రిటీషు సామ్రాజ్య విష వృక్షాన్ని నా పవిత్ర మాతృక్షేత్రం నుంచి కూకటి వేళ్లతో పెకిలిస్తాను. భారత స్వాతంత్ర్య సంస్థాపన కంటే నా జీవిత పరమావధి మరొటిలేదు. ఇదే నా జన్మ సాఫల్యం"

ఇది 1900 సం॥ ప్రాంతంలో గదర్ పార్టీని నిర్మించిన హరదయాళ్ బ్రిటీష్ ప్రభుత్వం ఐ.సి.ఎస్. చదువుకు ఇస్తున్న స్కాలర్‌షిప్‌ను తిరస్కరిస్తూ రాసిన ఉత్తరం సారాంశం. హరదయాళ్ పంజాబీ యువకుడు. ఇంగ్లీషు, ఫ్రెంచి, సంస్కృతం, ఉర్దూ, పర్షియన్ భాషలో గొప్ప పండితుడు. సాన్‌ఫ్రాన్సిస్కోలో ఏర్పడిన రష్యా, ఐర్లండ్, టర్కీ, ఈజిప్టు, స్పెయిన్, చైనా, జపాన్ మొదలైన అనేక దేశాల విప్లవ సంఘాలలో హరదయాళ్‌ది ప్రముఖ పాత్ర. ఇతడే అమెరికాలో 1913లో భారతదేశ స్వాతంత్ర్యం కోసం గదర్ పార్టీని ఏర్పరచినవాడు.

నావంతు వచ్చింది. భార్యాబిడ్డలున్న బలవంత్‌సింగే ప్రాణాన్ని లక్ష్యపెట్టలేదు. నేనిక విచారపడేదేమీ లేదని ఛాతీ విరిచి నవ్వుకుంటూ లోపలికి వెళ్లాను" అంటూ చెంచయ్యగారు గదరు పార్టీ చరిత్రను తన జీవిత ఘట్టాలను వివరిస్తున్న తీరు నా మనస్సుపై ఎనలేని ప్రభావాన్ని చూపింది. మొదటి నుంచీ ఏదైనా పుస్తకం చదివేప్పుడు అందులో ముఖ్య విషయాలను, కొటేషన్లను డైరీలో నోట్ చేసుకోవడం అలవాటు. మీకు స్ఫూర్తి నిచ్చిన పుస్తకం గురించి రాయండని ప్రజాశక్తివారు అడిగినప్పుడు వెంటనే దరిశి చెంచయ్య గుర్తొచ్చాడు. వెంటనే పాత డైరీ తీసి చూశాను.



పదహారేళ్ల ప్రాయంలోనే చదివిన 'నేను నాదేశం' పుస్తకంలోని విషయమిది. ఇలాంటి సీరియస్ పుస్తకం చదవడం నాకదే మొదటిసారి. ఈ పుస్తక రచయిత శైలీ, చరిత్రను వివరించే తీరు నన్ను విపరీతంగా నిమగ్నుణ్ణి చేసింది. ఆయనే దరిశి చంచయ్య. గదర్ యోధుడు.

గదర్ పార్టీలో దాదాపు అందరూ పంజాబీలే. ఒకే ఒక్కడు ఆంధ్రుడు. ఆయనే దరిశి చెంచయ్య. ఆయన రాసిన పుస్తకమే "నేనూ నాదేశం". ఈ పుస్తకంలోని అనేక అంశాలు తప్పక చెప్పాలనిపిస్తోంది. కానీ స్థలం సరిపోదేమో. అయినా ఒక సంఘటన వివరిస్తాను.

"దరిశి చెంచయ్యతో పాటు భాయి బలవంత్ సింగ్, అమర్‌సింగ్, ఠాకూర్ సింగ్, శివప్రసాద్ గుప్త, ఛటర్జీ, జోద్‌సింగ్.... ఏడుగురినీ కోర్టు మార్షల్ చేశారు (ఇంగ్లండ్ వారు). దేశద్రోహం నేరారోపణతో శిక్ష ఖరారయింది. మూడు రోజుల్లో కాల్చివేయమని వీరికి శిక్ష విధించారు.

చీఫ్ ప్రాసిక్యూటర్ అవకాశం ఇచ్చాడు. మార్పే ప్రయత్నమూ చేశాడు. మీ తల్లిదండ్రులు, భార్యాపిల్లలు వేయి కళ్లతో మీ కోసం చూస్తున్నారన్నాడు. ఏం చెప్పినా చలించలేదు మేము.

మూడో రోజు కాల్చి చంపడానికి అందరినీ కోటకు తీసుకెళ్లి కూర్చోబెట్టారు. మొదట బలవంత్‌సింగ్ గ్రంధి, తర్వాత చెంచయ్య. బలవంత్ సింగ్‌కు 35 సంవత్సరాలు. భార్య, 5,8 సంవత్సరాల ఇద్దరు కుమారులు. భర్త మళ్లీ కలవడని భార్యా పిల్లలు చూడ్డానికి వచ్చారు. ఆమె కన్నీరు పెట్టుకుంది. కానీ అతను చలించలేదు. "అమ్మా భయపడొద్దు! నాన్నను చంపేస్తే మేమున్నాం. పెద్ద వాళ్లమయ్యాక అంగ్రేజి వాళ్లను నరికేసి కసి తీర్చుకుంటాం" అని ఆ తల్లిని ఓదార్చారు పిల్లలు. భార్యా పిల్లల్ని ముద్దాడి వచ్చి నిల్చున్నాడు బలవంత్ సింగ్. "ఏమైనా వుంటే చెప్పి తప్పించుకో లేదా కాల్చేయక తప్పదు" అన్నాడు. మీరు చంపకపోతే నేను చావకుండా వుంటానా. ఎప్పటికైనా చావాల్సిందే" ఎందరో ఎన్నో రోగులతో చస్తారు. నేనో బ్రిటీష్ సామ్రాజ్యవాదం అనే అంటురోగంతో చస్తున్నా ఆఫీసర్" అన్నాడు బలవంత్. మా అందరినీ కౌగిలించుకుని నవ్వు ముఖంతో కదం తొక్కుతూ వెళ్లాడు. దుఃఖ సముద్రంలో మునిగినట్లయింది మాకు. తుపాకుల శబ్దం వచ్చింది.

నావంతు వచ్చింది. భార్యాబిడ్డలున్న బలవంత్‌సింగే ప్రాణాన్ని లక్ష్యపెట్టలేదు. నేనిక విచారపడేదేమీ లేదని ఛాతీ విరిచి నవ్వుకుంటూ లోపలికి వెళ్లాను" అంటూ చెంచయ్యగారు గదరు పార్టీ చరిత్రను తన జీవిత ఘట్టాలను వివరిస్తున్న తీరు నా మనస్సుపై ఎనలేని ప్రభావాన్ని చూపింది. మొదటి నుంచీ ఏదైనా పుస్తకం చదివేప్పుడు అందులో ముఖ్య విషయాలను, కొటేషన్లను డైరీలో నోట్ చేసుకోవడం అలవాటు. మీకు స్ఫూర్తి నిచ్చిన పుస్తకం గురించి రాయండని ప్రజాశక్తివారు అడిగినప్పుడు వెంటనే దరిశి చెంచయ్య గుర్తొచ్చాడు. వెంటనే పాత డైరీ తీసి చూశాను. ఆ రాత్రి ముప్పయ్యేళ్ల కిందటి నా జ్ఞాపకాల్లోకి జారిపోయాను.

మాది ఇల్లందు. చాలా సంప్రదాయ మధ్య తరగతి కుటుంబం. మా నాన్నది బంగారం పని. వృత్తిలోనే ఎప్పుడూ నిమగ్నమయ్యేవాడు. బొమ్మలేయమంటే నాకు చిన్నప్పటినుండి మహా ఇష్టం. బొమ్మలేయడంలో పడి పదవతరగతి తప్పాను. మళ్లీ చదువుముఖం చూడలేదు. ఆయిల్ పెయింటింగ్‌లో బొమ్మలేస్తూ కమర్షియల్ ఆర్టిస్టుగా కొనసాగుతున్నాను. ఒకరోజు ఆంధ్రజ్యోతి వీక్లీ చూశాను. అందులో ఒక పద్యం, దానికిందే తాత్పర్యం ఇచ్చారు. తెలివిలేని వాడు కిందికి కొడితే పేడముద్దలా అతుక్కుపోతాడు. తెలివైన వాడు, ధైర్యవంతుడు ఎంత కిందికి కొడితే బంతిలా అంత పైకి లేస్తాడు" అనేది చదవగానే నాలో ఏదో ఘర్షణ మొదలైంది. నాతోటివారు చదువుకోవడం కళ్లముందే చూడడం అన్నీ నామనసును

మార్చాయి. మళ్లీ పది పరీక్ష రాశాను. ఒకేసారి అన్నీ పాసయ్యాను. ఇంటర్‌లో చేరాను. ఈ మలుపే నన్ను ఇక్కడికి తీసుకొచ్చింది.

కళాశాలలో విద్యార్థి సంఘ కార్యకలాపాల్లోకి ఒకరకంగా బలవంతంగానే లాగారు. నేను చాలా బిడియస్తుణ్ణి. ఎవ్వరితోనూ ఎక్కువ మాట్లాడేవాడిని కాను. బయటి ప్రపంచం పెద్దగా తెలియదు. కానీ సంఘం ఆశయాలు, నాయకుల ఉపన్యాసాలు నచ్చేవి. కార్యక్రమాల్లో పాల్గొనేవాణ్ణి. ఇల్లందు కార్యాలయానికి రోజూ వెళ్లేవాణ్ణి. అందులో గ్రంథాలయముండేది. వినయకుమార్ మా నాయకుడు. ఏదో ఒక పుస్తకమిచ్చి చదవమనేవాడు. 'నేనూ నాదేశం' ఇచ్చిందీ ఆయనే. ఏలూరి లక్ష్మీనారాయణ గారు పాపులర్ నాయకుడు. మా ఇంటి పక్క సందులోంచి సి.పి.ఐ ఆఫీసుకు అప్పుడప్పుడు వెళ్తూ పేరుపెట్టి గట్టిగా కేకేసి పిల్చేవాడు. మా ఇంటిల్లిపాదీ భయపడేవారు కమ్యూనిస్టు నాయకుడు ఎందుకు పిలుస్తున్నాడని. తీరా వెళితే ఏం చదువుతున్నావని అడిగేవాడు. రాజకీయ అర్థశాస్త్రాన్ని నాకు పరిచయం చేసింది ఆయనే. పంచె కట్టుకున్న ఆయన అర్థశాస్త్రం ఏం చెబుతాడనుకునేవాణ్ణి. ఇంటర్ హెచ్.ఇ.సిలో ఎకనామిక్స్ లెక్చరర్ కంటే ఎంతో వివరంగా అర్థశాస్త్రం ఆయన చెప్పడం విని ఆశ్చర్యపోయాను. పి. రాజారావు గారు కార్మికవర్గం అంటే ఏమిటో తెలిసిన వ్యక్తి. చాలా స్నేహంగా వుంటూనే ఒక క్షణాన్ని వృధా చేయక శాస్త్రీయ దృక్పథం గురించి చిన్న చిన్న ఉదాహరణలతో సంభాషణా చాతుర్యంతో చెప్పేవారు.

నా పదేళ్ల వయసులోనే బ్రహ్మంగారి జీవిత చరిత్ర చదివాను. మరో రెండు సార్లు చదివి వినిపించాను. ప్రతి శనివారం ఉపవాసం ఉండేవాణ్ణి. మాఇంట్లో అందరికంటే భక్తి ఎక్కువ. చాలా నిష్ఠతో ఆచరించేవాణ్ణి.

ఎప్పుడైతే ఈ పుస్తకాల పరిచయం, ఉద్యమ పరిచయం జరిగిందో నాలో హేతువాద దృక్పథం మొదలయింది. నాలో తార్కిక ఆలోచన బాగా బీజం వేసింది రంగనాయకమ్మగారి రామాయణ విషవృక్షం. ఇంటర్‌లోనే (1979) ఎలెక్స్ హేలీ 'ఏడుతరాలు' చదివాను. ఆ పుస్తకం నన్నో నెలరోజులు వెంటాడింది. ఆ పుస్తకం తలచుకుంటే 'కుంటా' ఇప్పటికీ నా కళ్లముందుంటాడు. ప్రపంచ వ్యాపితంగా జాతి, రంగు, కుల, వివక్షతలు ఎంత దారుణంగా వున్నాయో అవగతమైంది అప్పటినుండే. ఇక పుస్తకాలు చదవడం ఆపలేదు. ఏది దొరికితే అదే చదివాను. అయితే నా అదృష్టం ఏమిటంటే నేనేం చదవాలో చెప్పి పుస్తకాలు అందించేవారు దొరకడం. సి.వి రాసిన 'సత్యకామ జాబిలి', 'నరబలి', కిషన్ చందర్ 'ఐదుగురు లోఫర్లు' చాలా ఇష్టంతో చదివాను. ఆది నుండి దళితులు ఎంత దుర్మార్గంగా చూడబడ్డారో అర్థమయింది. కవిత్వం మీదా మక్కువ పెరిగింది.

ఇంటర్‌లోనే (1979) ఎలెక్స్ హేలీ 'ఏడుతరాలు' చదివాను. ఆ పుస్తకం నన్నో నెలరోజులు వెంటాడింది. ఆ పుస్తకం తలచుకుంటే 'కుంటా' ఇప్పటికీ నా కళ్లముందుంటాడు. ప్రపంచ వ్యాపితంగా జాతి, రంగు, కుల, వివక్షతలు ఎంత దారుణంగా వున్నాయో అవగతమైంది అప్పటినుండే. ఇక పుస్తకాలు చదవడం ఆపలేదు.

ఆ తర్వాత 'మహాప్రస్థానం, ఖడ్గసృష్టి, త్వమేవాహం, వజ్రాయుధం' కవిత్వం రాయడానికి నాకు స్ఫూర్తినిచ్చాయి.

మొదట నేను రాసింది పాటలే. ప్రజానాట్యమండలిలో చేరి నాటకాలలో నటించాను. ఇంట్లో నుండి బయటికి పోవడానికి భయపడే నేను సభలని, సమావేశాలని ఊళ్లు తిరగడం చూసి ఇంట్లోవాళ్లకు ఆశ్చర్యం వేసేది. ప్రయాణాలు ఎక్కువయ్యేసరికి తిట్టారు కూడా. ఈ పుస్తకాలూ, పరిచయాలు నా అభిప్రాయాలలో, ప్రవర్తనలో పూర్తి మార్పును తీసుకొచ్చాయి. అన్యాయాలపై, అక్రమాలపై తిరగబడాలనే చైతన్యాన్ని నింపాయి. ఊరక చూస్తూ వున్న వాడు కూడా నేరస్తుడేనన్న భావన పెరిగింది. అయితే దీనికంతటికీ మనకు బలాన్నీ, ధైర్యాన్నీ ఇచ్చేది అన్ని విషయాలను తెలుసుకొని వుండడమే అని అర్థమైంది. దరిశి చెంచయ్యగారి పుస్తకంలో నేనెందుకు కమ్యూనిస్టునయ్యాను అని ఆయన చెబుతూ రష్యాలో విప్లవానంతరం సమాజం ఎలా వుందనేది రాశారు. ముఖ్యంగా స్త్రీల అణచివేత లేని సమాజం, సమానంగా చూసే సమాజంగా తీర్చిదిద్దబడిందని, కూటికి, గుడ్డకు, నీడకు లోటు లేకుండా సాంస్కృతికంగా అభివృద్ధి చెందిన దేశంగా వుందన్న విషయాలు నన్ను ఆకర్షించాయి. వీటికి సంబంధించిన విషయాలు ఇంకా అధ్యయనం చేయాలన్న కోరిక పెరిగింది. మూర్తిగారి 'సమాజ పరిణామంలో స్త్రీ' అనే పుస్తకాన్ని చదవడం కాదు అధ్యయనం చేశాను. నా మొదటి పాట, కవిత కూడా మహిళల మీదే రాశాను.

ఈ మధ్య నా స్నేహితుడు కలిశాడు. చాలా తెలివైన వాడు. అతనితో మాట్లాడుతోంటే అర్థమైంది అతను ఆరెస్సెస్ వాడని. దేశభక్తి గురించి చాలా చర్చించాడు. హిందూ ఔన్నత్యాన్ని తనదైన ధోరణిలో చెప్పాడు. నాకు మాత్రం ఆ విషయమై భిన్నాభిప్రాయం వుంది. మతం చర్చ వచ్చింది. నేను సరిగా సమాధానం చెప్పలేని స్థితిలో వున్నాను. నన్ను మార్చాలన్న ప్రయత్నంతో అతనొచ్చాడని అర్థమైంది. ఆ సంఘటన మతం, కులంపై అధ్యయనానికి పురికొల్పింది. ముఖ్యంగా తాత్విక అంశాల అధ్యయనం పట్ల ఆసక్తి పెరిగింది.

అప్పుడే మోర్గాన్ ఆదిమ సమాజం గురించి, చారిత్రక భౌతిక వాదం గురించి చదివాను. ఏంగెల్స్ వానరుని నుంచి నరుని పరిణామ క్రమంలో శ్రమ పాత్ర, కుటుంబం-ఆస్తి-రాజ్యము వంటి పుస్తకాలు నన్ను భావవాదులను ఎదుర్కొనే శక్తినిచ్చాయి. శివవర్మ మార్క్సిస్టు మూల సూత్రాల సులభ పరిచయాలూ, గతితార్కిక భౌతిక వాదం అధ్యయనం ఈ ప్రపంచాన్ని పరస్పర సంబంధాన్నీ అర్థం చేసుకునేందుకు దోహదం చేసింది.

అక్షరాస్యతా పత్రిక నిర్వహణలో భాగంగా ప్రజల భాష, తేలిక పదాలతో వాక్య నిర్మాణం ఎలా చేయాలో నేర్చుకున్నాను. ఇక్కడే పొట్లూరి గారి ద్వారా పాలో ఫ్రేరీ 'పెడగాగే ఆఫ్ ఆప్రెస్సిడ్' చదివే భాగ్యం కలిగింది. 'పేదల చదువు'గా ఆయన దాన్ని అనువదించారు. విద్యారంగంలో వున్న నాకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడింది. పీడితుడికీ పీడకుడికీ వున్న సంబంధమే ఉపాధ్యాయుడికీ విద్యార్థికీ వుంటున్న వ్యవస్థలో మనం వున్నామని అర్థమైంది. ఇది చదివింతర్వాత క్లాసులో పిల్లలను లేపి వారి తల్లిదండ్రులు చేసే వ్యవసాయ పనులు ఏవేవి అని అడిగి వాళ్లు చెప్తుంటే బోర్డు మీద రాశాను. వాటి అర్థాలు అడిగి రాశాను. అందులో నాకు మూడు నాలుగు కంటే తెలియదు. ఇప్పుడు ఎవరు విద్యార్థి? ఎవరు గురువు? ఈ విద్యాభ్యాసం గురుశిష్యులిద్దరూ కలిసి చెయ్యాల్సిందేనన్న ఫ్రెయిరీ అభిప్రాయం నన్ను హత్తుకుంది.

మళ్లీ మొదటికెళ్తే... చంచయ్యగారి పుస్తకం నాకానాడు తెలియని ఎన్నో విషయాలను తెలియజేసింది కనుకనే గుర్తుండిపోయింది. వైశ్యులంటే సాధారణంగా పిరికివారనుకునే నాకు పరిసరాలు-అధ్యయనం, సాధన మనిషి వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయని బోధపడింది. అంతేకాదు చరిత్ర, భౌగోళిక విషయాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, వివిధ దేశాల సంగతులు, స్వాతంత్ర్య ఉద్యమం నాటి పరిస్థితులు, త్యాగాలు, వీరోచిత పోరాటాలు సంఘసంస్కరణలు ఎన్నో విషయాలు ఈ పుస్తకం వల్ల అవగతమయ్యాయి. నెల్లూరు జిల్లా కనిగిరి గ్రామంలో 1890లో అతి పేద వైశ్య కుటుంబంలో జన్మించిన చెంచయ్యగారు వ్యవసాయ శాస్త్రంలో విద్యనభ్యసించడానికి అమెరికా వెళ్లి గదర్ పార్టీలో చేరారు. ఐదారు సంవత్సరాలు జైళ్లలో మగ్గి అనేక చిత్ర హింసలకు గురయ్యారు. విడుదలైన తర్వాత కమ్యూనిస్టు పార్టీలో పదిహేను సంవత్సరాలు పనిచేశారు. అనేక కార్మిక సంఘాలలో పనిచేశారు. అభ్యుదయ రచయితల సంఘం ప్రజానాట్యమండలిలో కూడా పనిచేశారు.

ఈ పుస్తకం చదువుతోంటే ఆయన స్వీయ చరిత్రను చదువుతున్నట్టు వుండదు. చరిత్రను, త్యాగాన్ని, సామ్రాజ్యవాద దుష్టత్వాన్ని కళ్లకు కడుతుంది. అందుకే ఈ పుస్తకం మొదటి స్ఫూర్తినిచ్చిన పుస్తకం.

★

కవిత్వమ్



రెక్కలు

- తంగిరాల చక్రవర్తి

సోంపేటలో పేలిన
సర్కార్ తూటా - రైతు
గుండె క్షేత్రాల్ని తొలిచాయ్
గోకవరం నుంచి ముదిగొండ దాకా అమరత్వపంట
రక్త గానాలాపన
రాజ్య భోగలాలసే...

వాకపల్లి నుండి సోంపేట
దాకా
బెల్లంపల్లి నుండి భీంరావువాడ దాకా
బషీర్‌బాగ్ నుండి ముదిగొండ దాకా
సామాన్యుడిపై 'సర్కార్' యుద్ధం...
విశాలాంధ్రలో వాడవాడలా
విషాద రంగవల్లులే...

ఉద్యమింపనీయని
"ఓదార్పు" మంత్రం
మోసం తెలియని
జనతంత్రం
ఏలేవారి కుతంత్రం...
ముడుపుల -
ఇడుపులన్నీ
ధనయజ్ఞ గడపకే...

వాడు జై అంటే...
వీడు సై అంటూ...
బహుళజాతి కంపెనీలకు
కావలికుక్కలే కేంద్ర రాష్ట్రాలు...
వీరభోజ్య రాజ్యంపై
చోద్యం... శిక్షార్హం...

దేశార్థిక వ్యవస్థకై
రక్తాన్ని శ్వేదంగా
వెచ్చించే 'గని' కూలి
ప్రగతిపథ తోటమాలి....
చీకటి సూర్యుని వెలుగు
విశ్వమంతా....

పేదోళ్లకవి

- ఆశారాజు

ఇంకేం
చెప్పుకుంటారు?
ఇంతకన్నా
ఏం దండోరా వేస్తారు?
ఎప్పుడూ
ఆమె ముందే
ఆమె ముందే
మోకరిల్లి వుంటాననీ
ఆమె పాటలో
కొట్టుకుపోతుంటాననీ....
ఇంకేం
మాట్లాడుకుంటారు?
ఇంతకుమించి
ఎంత తలబాదుకుంటారు?
ఏ సాయంత్రమైనా
మధుశాలల్లోనే
తిరుగుతుంటాననీ
చెమట వాసనగొట్టే
కూలీలతోనే
గడుపుతాననీ....

ఇంకేం
బహిరంగం చేస్తారు?
ఇంతకు భిన్నంగా
ఏ రంధ్రంలోంచి
తొంగి చూస్తారు?
ఫుట్‌పాత్ మీది



తిండి తింటాననీ
చిత్తుకాగితాలేరుకునే
పిల్లలతో కలిసి
నిద్రపోతాననీ....

ఇంతదూరం
కుట్రతో వెంటపడ్దారు
ఎందాక చాటుగా
తరుముకుంటూ వస్తారు?
ఇల్లు వదిలి వచ్చాను
వీధిదాటి వచ్చాను
మీరు వెలివేసిన జనంతో
దర్జాగా బతుకుతున్నాను

ఇంకెంత
గాయపరుస్తారు?
ఇంకెన్నాళ్లు
నా నీడను చెరిపేస్తారు?
ఇన్నాళ్లు
నా మీద రాళ్లు విసిరారు
నెత్తురు చిమ్ముతుంటే
పిచ్చిగా నవ్వుకున్నారు

ఎవర్ని
కాపలా పెడ్తారు?
రాయకుండా, మాట్లాడకుండా
ఏ దారెంట దేక్కుంటూ వస్తారు?
నేనొక 'మజ్నూ'ని
తుపాన్లను ఎదుర్కొంటూనే
నిష్క్రమిస్తాను
ప్రేమించే వాళ్లను కలిసే
కావ్యాన్ని ముగిస్తాను



నోబుల్ బుల్లోడు

ఈ పిడుగును చూస్తుంటే ఏమనిపిస్తోంది? ఏముంది! బుద్ధిమంతుడు. చక్కగా అమ్మానాన్నల మాట వింటాడు. బాగా చదువుకుంటాడు. అంతేకదా అంటారా? ఇవన్నీ నిజమే. కాకపోతే ఇంకా మంచి మంచి సర్టిఫికెట్లు వున్నాయి ఇతనికి. ప్రపంచమంతా చుడుతూ శాంతి ఆవశ్యకత గురించి ప్రచారం చేస్తాడు. ఇప్పటికి బిల్ క్లింటన్‌ను, మైఖేల్ గోర్బచేవ్‌ను కలుసుకున్నాడు. ఇంకా... ఐక్యరాజ్య సమితి వేదికమీద ప్రపంచ శాంతి గురించి ప్రసంగించాడు. ఇతగాడు చేసిన కృషికి గాను ఇప్పటికి 4 సార్లు నోబెల్ శాంతి బహుమతికి ఎంపికయ్యాడు. అందుకే నోబుల్ బుల్లోడు అన్నాం. ఇంతకీ పేరు, వివరాలు చెప్పలేదు కదా. పేరు గ్రెగరీ స్మిత్. 1990లో పుట్టాడు. రెండేళ్ల వయసులోనే చదవడం మొదలెట్టాడు. పదేళ్లకే యూనివర్సిటీలో చేరాడు. ఇవి చాలా! ఇంకా ఏమైనా చెప్పాలా!



తెల్సా!

చెత్త బూట్లు

కంప్యూటర్ పాడైపోతే ఏం చేస్తాం? బాగు చేయిస్తాం. ఎన్ని సార్లు బాగుచేయించినా పని చేయడం లేదనుకోండి? ఏం చేస్తాం? చెత్తలో పడేస్తాం. అయితే... అలాంటి కంప్యూటర్ చెత్త నుంచి కూడా ఉపయోగపడేవి చేయొచ్చు. ఏంటలా చూస్తున్నారు? నమ్మకం కలగడం లేదా? అయితే ఈ బూట్లు చూడండి. మామూలుగా అయితే లేవుకదా. ఏదో ఒక ప్రత్యేకత వాటిలో కనిపిస్తోందికదా. అదేనండీ ఇప్పటి వరకు మనం చెప్పుకున్న కంప్యూటర్ చెత్త నుంచి చేసినవే ఈ బూట్లు. ఏంటీ ఇవి చెత్త బూట్లా? సారీ...చెత్తతో చేసిన బూట్లా అనుకుంటున్నారా? మిమ్మల్ని నమ్మించడం కష్టమే.

వృక్షమే గృహమైతే...

కొందరు వెరైటీగా బతకాలనుకుంటారు. వాళ్లు వుండే ఇంటి దగ్గర నుంచి తినే తిండి వరకు తమదైన ప్రత్యేకత వుండేట్టు చూసుకుంటారు. అందుకు ఉదాహరణగా ఈ ఇంటిని చెప్పుకోవచ్చు. చూడండి ఎంత పెద్ద వృక్షాన్ని ఇంటిగా మలిచారో! చూస్తుంటేనే కళ్లు తిరిగిపోతున్నాయికదూ. మరి ఇది మామూలు ఇల్లా! 97 అడుగుల ఎత్తు ఓక్ వృక్షంమీద కట్టిన భారీ ఇల్లు. పది అంతస్తుల మేడ. 8,000 నుంచి 10,000 చదరపు అడుగుల స్థలంలో కట్టిన నివాసం. ఇందుకు 258,000 సీలలు ఉపయోగించారు. ఈ నిర్మాణం కోసం 12,000 డాలర్లు ఖర్చు చేశారు. ఇంతకీ ఇది ఎక్కడుందనుకున్నారు? కంబర్లాండ్ కౌంటీలో. ఇంతకీ ఈ ఐడియా ఎవరికి వచ్చిందంటారు? హొరేస్ బర్గెస్‌కు. ఆయన ఎంతో సమయం, శక్తి, శ్వేదం వినియోగించి ఈ అద్భుత కట్టడాన్ని పూర్తిచేశారు. ఎంతోమంది సందర్శకులకు ఓ అద్భుత వృక్ష సౌధాన్ని అందించారు.



ఏం జంట?

వీళ్లిద్దరిని చూస్తుంటే ఏమనిపిస్తోంది? వారెవా ఏం జంట? అచ్చం అమితాబ్ బచ్చన్, జయ బచ్చన్ లాగా వున్నారే. అనిపిస్తోందా? మాక్కూడా సేమ్ ఫీలింగ్. మనం ఊహించినట్టే వీరిద్దరూ భార్య భర్తలే. ఈ జంటది రష్యా. అతని పేరు నికొలాయ్. ఏడడుగుల అందగాడు.ఆమె పేరు మనకు తెలీదు గానీ ఐదడుగుల రెండంగుళాల అందాల రాశి. అతగాడు రష్యాలోకెల్లా అతి పొడవాటి, బరువాటి బాక్సర్. బాక్సరైతే కావచ్చుగానీ భార్యను మాత్రం గాఢంగా ప్రేమిస్తాడు. ఆమెకు ప్రేమ గీతాలు గట్రా కూడా చదివి వినిపిస్తాడంట. అంటే పైకి కనిపించేంత మొరటోడు కాడన్నమాట.

అనేక మంది నటులు మొదట ఈ బృందాల్లో సభ్యులుగానే పరిచయమవుతారు. వారంతా స్నేహితుల కిందనే లెక్క కాని అల్లరి పనులను కూడా స్నేహం పేరిట సమర్థించడం లేదా పొరబాట్లను కప్పిపుచ్చడమే స్నేహమన్నట్టు చెప్పడం కూడా జరుగుతుంటుంది. ఇదంతా సినిమా ఫార్ములాల ఫలితమే. చాలాసార్లు అసభ్యమైన, దుర్భరమైన పోకడలు కూడా ఇందులో చోటు చేసుకుంటాయి. అలాగే హీరో హీరోయిన్ల మధ్యన కూడా స్నేహం అంటూనే చాలా కథలు మొదలవుతాయి. కాని ఈక్రమంలో అనేక సార్లు కృత్రిమమైన నాటకీయమైన సంభాషణలు కూడా చెప్పిస్తుంటారు. సహజమైన సున్నితమైన స్నేహం అనే మాటను అపహాస్యం చేస్తున్నట్టు కూడా అనిపిస్తుంటుంది. పరిణితి గల మనుషుల మధ్య ఏర్పడే సంబంధాలలో నిర్నిబంధమైనది, నిస్వార్థమైనది స్నేహం. ఒకరి పట్ల ఒకరికి గౌరవం అభిమానం ఆసక్తి ఇక్కడ ప్రధానమైనవి. సంస్థాగతమైన వృత్తిపరమైన వ్యాపారపరమైన లేదా ప్రేమ సంబంధమైన అనుబంధాలను పరిచయాలను దీనితో కలగాపులగం చేయనవసరం లేదు. కాని మన సినిమాలలో తరచూ ఈ స్పష్టత లోపిస్తుంటుంది. కాని మొత్తంపైన మాత్రం ఈ చిత్రాలన్ని స్నేహాన్ని మానవీయ లక్షణంగా చూపించే మాట యదార్థం.

దోస్తీకి నజరానా!

- తెర

'స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం..' ఈ పాట వినని తెలుగు వారుండరు. ఇందులోని స్నేహ పరిమళాలను ఆస్వాదించని వారూ వుండరు. ఇంతకూ ఆ పాట 'నిప్పులాంటి మనిషి' అనే క్రైమ్ చిత్రంలోది. తెలుగులోకి హిందీ నుంచి రీమేక్‌ల ప్రక్రియకు వూపునిచ్చిన ఆ చిత్రానికి మూలం అమితాబ్ బచ్చన్‌ను సూపర్ స్టార్‌ను చేసిన 'జంజీర్' మాతృక. ఎన్టీఆర్ సత్యనారాయణ స్నేహితులు. చిన్నప్పుడే తన కళ్లెదుట అమ్మానాన్నలను హతమార్చిన దుండగులపై ప్రతీకారం తీర్చుకోవాలనుకునే పోలీసు అధికారి ఎన్టీఆర్ కాగా అతనికి అనుకోకుండా స్నేహితుడై ఆత్మీయుడుగా మారిన షేర్ ఖాన్ సత్యనారాయణ (మొదట ఈ పాత్రకు ఎస్వీఆర్‌ను అనుకున్నారు గాని ఆయన హఠాన్మరణంతో సత్యనారాయణ పోషించారు). ఎన్టీఆర్ ప్రతీకారేచ్ఛతో ఆగ్రహంగా, ముభావంగా వున్నప్పుడు సత్యనారాయణపై చిత్రీకరించిన ఈ పాట ఆయన కెరీర్‌ను కూడా గొప్ప మలుపు తిప్పింది. హిందీలో యారీ హూ మై యార్ మేరా జిందగి అన్న కవాలీ పాటకు దీటుగా తెలుగులో సినారె రాసిన స్నేహమేరా జీవితం బాలసుబ్రహ్మణ్యానికీ మంచి పేరు తెచ్చింది. 'దోస్తీకి నజరానా చిరునవ్వురా నాన్న' అంటూ మంచి స్నేహితుడు ఎప్పుడూ నేస్తం సంతోషాన్నే కోరుకుంటాడన్న పరమసత్యాన్ని ఆవిష్కరించిన ఈ పాట ఉత్తరోత్తరా ప్రతి స్నేహ దినోత్సవానికి అదే ప్రతీకగా మారింది.

తెలుగులో స్నేహానికి హారతి పట్టిన చిత్రాలు, గీతాలు ఎన్నెన్నో వున్నాయి. అన్ని తరాల్లోనూ వున్నాయి. స్నేహానికి ద్రోహం చేసిన కథలు కూడా కొన్ని వచ్చాయి గాని ఈ సందర్భంలో అవి అప్రస్తుతం. హీరోలుగా అక్కినేని, ఎన్టీఆర్‌ల హయాంలో వచ్చిన 'ఆప్తమిత్రులు, ప్రాణ మిత్రులు, ఇద్దరు మిత్రులు', కృష్ణ శోభన్ బాబుల హయాంలో 'మంచి మిత్రులు, సావాసగాళ్లు, స్నేహబంధం, దీపారాధన', చిరంజీవి హయాంలో 'మంచు పల్లకి' కూడా అంతే. ఈ చిత్రాలన్నిటిలోనూ ఇద్దరు మంచి స్నేహితులు ఒకరి కోసం ఒకరు త్యాగం చేయడం, లేదా సహాయపడటం వంటి మలుపులుంటాయి. అలాగే స్నేహం అంటూనే ప్రేమను లేదా యజమాని నౌకరు బంధాన్ని కాకుంటే కుటుంబ సంబంధాన్ని చూపించిన చిత్రాలు చాలా వున్నాయి. బాల్య స్నేహితులను ప్రధానంగా తీసుకున్న 'బాలమిత్రుల కథ'లో 'గున్నమామిడి కొమ్మ మీద గూళ్లు రెండున్నాయి' అంటూ చిలకా కోకిల స్నేహాన్ని గొప్పగా చెప్పే పాట బాగా ప్రసిద్ధమైంది. చిత్ర కథ కూడా అలాగే వుంటుంది. బాపు రాజేంద్రప్రసాద్‌ను పరిచయం చేసిన 'స్నేహం' కూడా ఈ కోవకు చెందినదే. హిందీలో షారూక్ ఖాన్, ఇర్ఫాన్ ఖాన్ ప్రధాన పాత్రధారులుగా దేశాన్ని ఆకర్షించిన 'బిల్లు' తెలుగులో రజనీకాంత్, జగపతిబాబుల కాంబినేషన్‌తో 'కథానాయకుడు'గా విడుదలైంది. పెద్దగా విజయం సాధించలేకపోయిన ఈ చిత్రం కూడా స్నేహసూత్రంతో అల్లిన కథే! ప్రసిద్ధ కథానాయకుడు షూటింగ్ నిమిత్తం వచ్చిన ఊళ్లోనే ఒకప్పుడు అతన్ని ప్రోత్సహించిన బాల్య మిత్రుడు, క్షురక వృత్తి సాగించడడం, వారిద్దరి మధ్య చోటు చేసుకున్న పరిణామాలు ఈ చిత్ర కథాంశం.

స్నేహం అనగానే కుర్రాళ్లనే అనుకోనవసరం లేదు. బాల్య మిత్రులుగా వుండి పెద్దవాళ్లయిన తర్వాత కూడా స్నేహాన్ని కొనసాగించిన కథలు చాలా వున్నాయి. ఎన్టీఆర్ జగ్గయ్యలు నటించిన 'చిన్ననాటి స్నేహితులు', గుమ్మడి సత్యనారాయణలు కృష్ణతో కలసి నటించిన 'సావాసగాళ్లు' అలా చెప్పుకోదగినవి. హిందీలో బాగా జయప్రదమైన సాజన్

ఆధారంగా తెలుగులో తీసిన 'అల్లరి ప్రియుడు' చిత్రంలో రమ్యకృష్ణ, మధుబాల స్నేహం మధ్య రాజశేఖర్ నలిగి పోవడం ప్రధానాంశం. వాణిశ్రీ శోభన్ బాబుల 'మూగ ప్రేమ', ఘన విజయం సాధించిన 'దసరా బుల్లోడు' చిత్రాల్లో కూడా స్నేహం ప్రేమ త్రికోణ కథలే చూస్తాం. ఈ తరహా కథల్లో ప్రేమను, స్నేహాన్ని, త్యాగాన్ని కలగాపులగం చేయడం పరిపాటి.

ప్రేమను స్నేహాన్ని కలగాపులగం చేసి తీసినవి మరికొన్ని. 'నువ్వు నేను' చిత్రాలకు ముందే 'ప్రేమ దేశం' అందుకు ఆరంభ వాక్యం పలికింది. అదే కాలంలో వచ్చిన సంగీత ప్రధానమైన చిత్రం సరిగమలు లో కూడా తన ప్రాణ స్నేహితుడి కోసం ప్రేమను త్యాగం చేయడం వల్ల కలిగిన పర్యవసానాలను దర్శకుడు క్రాంతి కుమార్ విషాద ప్రధానంగా చిత్రించారు. ఈ చిత్రంలోని 'రసరాగ గంగా ప్రవాహమే' అన్న పాట అత్యంత మధురమైంది. అప్పట్లోనే జగపతి బాబు, పృథ్వీ స్నేహితులుగా వచ్చిన 'పెళ్లి పందిరి' కూడా బాగా ఆకట్టుకుంది. 'నేస్తమా ఇద్దరి లోకం ఒకటే లేవమ్మా దోస్త్ మేరా దోస్త్ నువ్వే నా ప్రాణం' పాటలు రెండూ బాగా ఆదరణ పొందాయి.

గత పది పదిహేనేళ్లలో చూస్తే స్నేహం ప్రధానాంశంగా వచ్చిన చిత్రాలు అనేకం కనిపిస్తాయి. కె.రాఘవేంద్రరావు చిరంజీవి, సాక్షి శివానంద్‌లతో తీసిన 'ఇద్దరు మిత్రులు' వాటిలో చెప్పుకోదగింది. ఈ చిత్రంలో వారే ఇద్దరు మిత్రులు. వారి స్నేహంపై ఇతరుల అపోహల చుట్టూ కథ తిరుగుతుంది. దీనికి పూర్తి భిన్నమైంది వెంకటేష్ కళ్యాణిలు స్నేహితులుగా తమిళ దర్శకుడు.... తీసిన 'వసంతం'. ఇందులో వారి స్నేహాన్ని అందరూ హర్షిస్తారు గాని ఆఖరులో ఏవో నాటకీయమైన సమస్యల వల్ల హీరో కోపం నటిస్తాడు. ఈ రెండు చిత్రాలు కూడా ప్రేక్షకాదరణ పొందాయి. 'గాలి చిరుగాలి నిను చూసిందెవరమ్మా' అన్న పాట చిత్రం పొడుగునా నడుస్తుంది. కనిపించని స్వచ్ఛమైన స్నేహం కూడా అలాటిదే నన్న భావన ఇందులో వుంది. దీనికన్నా ముందు పవన్ కళ్యాణ్‌కు మొదట మంచి పేరు తెచ్చిన 'తమ్ముడు' చిత్రంలో నాయిక ఆఖరు వరకూ స్నేహంగానే సహాయం చేస్తుంటుంది. ఆఖరులో గాని ప్రేమ అన్న మాట రాదు. అలాగే 'నువ్వే కావాలి'లో కూడా సగం పైగా స్నేహమే ప్రధానాంశంగా నడుస్తుంది. పిల్లలతో పాటు తలిదండ్రుల మధ్యన కూడా స్నేహాన్ని చూపిస్తారు. ఇదే బృందం దాని కొనసాగింపుగా తీసిన 'నువ్వు నాకు నచ్చావ్' లోనూ ఇదే ఇతివృత్తం మరింత కామెడీగా నడుస్తుంది. తండ్రులు ప్రకాష్‌రాజ్, చంద్ర మోహన్‌ల స్నేహం నేపథ్యంలోనే వెంకటేష్, ఆర్తి అగర్వాల్‌ల అనురాగం దాని మలుపులు వగైరా. ఉదయ కిరణ్ 'నీ స్నేహం' లో కూడా ప్రేమ స్నేహం కృతజ్ఞత వంటి విలువల మధ్య ఘర్షణ చూస్తాం. ప్రతిదీ నాటకీయంగా ఫార్ములా పద్ధతిలో చూపించే చిత్ర ప్రపంచంలో ఈ కథలన్ని సహజంగా నడుస్తాయని చెప్పడం కష్టం. కాకపోతే వాటిలో స్నేహం గొప్పతనాన్ని చూపించడం, వర్ణించడం మాత్రం బాగుంటుంది.

మన చిత్రాలన్నిటిలోనూ నిజంగా గొప్ప స్నేహితులెవరంటే కమెడియన్లు అని చెప్పాలి. వారిని చాలా వరకూ హీరో అనుయాయులుగా ద్వితీయ శ్రేణి పాత్రలుగా చూపిస్తుంటారు గాని నిజానికి అవే చాలా స్థిరంగా వుంటాయి. మిగిలిన పాత్రలలో ఏవైనా వొదుదుడుకులు వుంటాయేమో గాని కమెడియన్లు మాత్రం స్థిరంగా హీరోను అంటిపెట్టుకుని స్నేహంగా వుంటారు. అనేక చిత్రాల్లో పతాక సన్నివేశంలో అసలు విషయాలు చెప్పి సుఖాంతం చేస్తుంటారు. రేలంగి, రాజబాబు, పద్మనాభం, వేలు, బ్రహ్మానందం, సునీల్ ఇలా ఏ తరంలో హాస్య పాత్రధారుడైనా సరే హీరోను నీడలా అంటిపెట్టుకుని వుంటారు. అలాగే క్యారెక్టర్ పాత్రలు కూడా స్నేహానికి ప్రాణమిస్తూ ఆపత్కాలంలో ఆదుకుంటూ సంస్కారానికి మానవత్వానికి ప్రతీకలుగా రూపొందుతుంటాయి. గుమ్మడి, బాలయ్య, మిక్కిలినేని, నాగయ్య, ప్రకాశ్ రాజ్, మురళీ మోహన్, దాసరి, విశ్వనాథ్, భరణి, చంద్రమోహన్, సోమయాజులు వంటి వారు ఆయా కాలాల్లో ఇలాటి చాలా పాత్రలు పోషించారు. కాకపోతే వాటికి పెద్ద ప్రచారమే వుండదు. హాస్యనటుడుగా ప్రసిద్ధుడైన అల్లు రామలింగయ్య కూడా అనేక చిత్రాల్లో అలాటి పాత్రలు వేసి స్నేహ సుధలు పంచిపెట్టారు. అలాగే మహిళా పాత్రల మధ్య స్నేహానికి పెద్దగా విలువనివ్వరు గాని చాలా చిత్రాల్లో కథకు అవే వూపిరి పోస్తాయి. శారద, సుహాసిని, అరుణ, అన్నపూర్ణ, సీత వంటివారు ఈ తరహా పాత్రల్లో చాలా సార్లు కనిపిస్తారు. చాలా కాలం కిందట వచ్చిన 'దేవదాసు'లోనే పార్వతి(సావిత్రి) స్నేహితురాలు సదారమ (సీత), దేవదాసు స్నేహితుడు భగవాన్ (పేకేటి) పాత్రలు చాలా కీలకమైనవి. భగవాన్ చెడ్డ స్నేహితుడైతే సదారమ ఆలోచన చెప్పే ఆంతరంగిక నేస్తం. కొన్నేళ్ల కిందట వచ్చిన 'చాలా బాగుంది' చిత్రం శ్రీకాంత్ నవీన్‌ల స్నేహం ప్రధానాంశంగా నడుస్తుంది.

సాధారణంగా చాలా చిత్రాల్లో హీరో చుట్టూ పెద్ద మిత్ర బృందమే వుంటుంది. అనేక మంది నటులు మొదట ఈ బృందాల్లో సభ్యులుగానే పరిచయమవుతారు. వారంతా స్నేహితుల కిందనే లెక్క. కాని అల్లరి పనులను కూడా స్నేహం పేరిట సమర్థించడం లేదా పొరబాట్లను కప్పిపుచ్చడమే స్నేహమన్నట్టు చెప్పడం కూడా జరుగుతుంటుంది. ఇదంతా సినిమా ఫార్ములాల ఫలితమే. చాలాసార్లు అసభ్యమైన దుర్భరమైన పోకడలు కూడా ఇందులో చోటు చేసుకుంటాయి. అలాగే హీరో హీరోయిన్ల మధ్యన కూడా స్నేహం అంటూనే చాలా కథలు మొదలవుతాయి. కాని ఈక్రమంలో అనేక సార్లు కృత్రిమమైన నాటకీయమైన సంభాషణలు కూడా చెప్పిస్తుంటారు. సహజమైన సున్నితమైన స్నేహం అనే మాటను అపహాస్యం చేస్తున్నట్టు కూడా అనిపిస్తుంటుంది. పరిణితి గల మనుషుల మధ్య ఏర్పడే సంబంధాలలో నిర్నిబంధమైనది, నిస్వార్థమైనది స్నేహం. ఒకరి పట్ల ఒకరికి గౌరవం, అభిమానం, ఆసక్తి ఇక్కడ ప్రధానమైనవి. సంస్థాగతమైన వృత్తిపరమైన వ్యాపారపరమైన లేదా ప్రేమ సంబంధమైన అనుబంధాలను పరిచయాలను దీనితో కలగాపులగం చేయనవసరం లేదు. కాని మన సినిమాలలో తరచూ ఈ స్పష్టత లోపిస్తుంటుంది. కాని మొత్తంపైన మాత్రం ఈ చిత్రాలన్ని స్నేహాన్ని మానవీయ లక్షణంగా చూపించే మాట యదార్థం. అందుకే చాలామంది నటులు మనకు స్నేహితులుగా అనిపిస్తుంటారు. ఈ స్నేహం చిత్రాలకు జై చెప్పవలసిందే.

★



విజేత

ప్రతి ఒక్కరికి లక్ష్యం అంటూ ఒకటి వుంటుంది. కొందరైతే ఒక్కో దశలో ఒక్కో లక్ష్యం పెట్టుకుంటారు. దాన్ని సాధించాక మరొకటి ...అలా ఒక్కోటి సాధించుకుంటూ మున్ముందుకు వెళ్తుంటారు. అయితే ఈ క్రమంలో వారికి మొదటి నుంచీ చివరి వరకూ అన్నీ విజయాలే లభిస్తాయి. లభించాలి కూడా అనుకుంటే పొరపాటే. ఒక్కోసారి మన కష్టం సరిపోక పోవచ్చు. మరింతగా కృషి చేయాల్సి రావచ్చు. మొదట కొన్ని అపజయాలు చవిచూడాల్సి రావచ్చు. అంతమాత్రనికే నీరసపడిపోవడం, అస్త్ర సన్యాసం చేయడం వంటివి విజేత లక్షణాలు కావు. మరి విజేత అంటే ఎవరు? అపజయమంటే ఎరుగని వాడు కాదు. పట్టిన పట్టు విడువని వాడు. అందుకు వీరే ఉదాహరణ...

1944లో బ్లూ బుక్ మోడలింగ్ ఏజన్సీ డైరెక్టర్ దగ్గరకు ఓ అమ్మాయి వచ్చింది. ఆమెను టెస్ట్ చేశాక పనికి రావు పొమ్మన్నాడు. పైగా "నువ్వు ఏదైనా గుమాస్తాపని చూసుకో. లేదా పెళ్లి చేసుకో" అని ఉచిత సలహా ఇచ్చి మరీ పంపాడంట.

ఆ అమ్మాయి ఎవరో కాదు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మోడల్, నటి, గాయని, చిత్ర నిర్మాత **మార్లిన్ మన్రో**.



పాఠాలు శ్రద్ధగా వినడంలేదని, చిన్న చిన్న లెక్కలు కూడా సరిగా చేయడం లేదని ఆ పిల్లవాడిని లెక్కల మాష్టారు చివాట్లు పెట్టారు. ఇలా అయితే వాడు భవిష్యత్తులో ఎందుకూ పనికిరాకుండా పోతాడని కూడా చెప్పాడు. కానీ ఆ పిల్లవాడిమీద తల్లికి అపారమైన నమ్మకం. అందుకే తనే వాడికి లెక్కలు చెప్పనారంభించింది.

ఆ పిల్లవాడే **ఆల్బర్ట్ ఐన్‌స్టీన్** అయ్యాడు.

ఓ పేద తండ్రి ఏడుగురు సంతానంలో అతను ఐదవ వాడు. ఆ చిన్నారికి మాత్రం రాకెట్లంటే మహా ఇష్టం. ఎంతో కష్టపడి పైకొచ్చాడు. కానీ తను డిజైన్ చేసిన తొలి రాకెట్, మిస్సైల్ విఫలమైనాయి.

చివరికేమైంది? అంతరిక్షంలో భారత పతాకాన్ని విజయవంతంగా వంటి చేత్తో ఎగరవేసిన ఘనుడు. ఆయనే డాక్టర్ **ఏ.పి.జె. అబ్దుల్ కలామ్**.

1946లో జిమ్మీ డెన్నీ అనే వ్యక్తికి ఓ యువకుడు పాడిన పాట అస్సలు నచ్చలేదు. డెన్నీ ఓ మంచి మ్యూజిక్ బ్యాండ్ మేనేజర్‌కదా... ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తాడని ఆశ పడిన ఆ యువకుడికి నిలువెల్లా నీరసం నింపేసి పంపాడు. "నువ్వు పాటలు పాడడం కాదుగానీ... ఏదైనా ట్రక్కు నడుపుకో నాయనా" అన్నాడు.

ఆ యువకుడెవరో కాదు. రాక్ అండ్ రోల్ రాజుగా పిలవబడిన గాయకుడు **ఎల్విస్ ప్రెస్లీ**.

నాలుగేళ్ల పాప. 22 మంది సంతానంలో ఇరవయ్యవది. అంత పసివయస్సులో రెండుసార్లు న్యూమోనియా వచ్చింది. జ్వరం సోకింది. అమ్మవారు పోసింది. అలా ఒకదాని తర్వాత ఒకటిగా రోగాలు ముప్పేట దాడి చేశాయి. దాంతో పాప ఎడమ కాలు చచ్చుపడిపోయింది. వైద్యులు ఏర్పాటుచేసిన మెటల్ లెగ్ సాయంతో నడిచేది. ఫిజియో థెరపీ తర్వాత అది లేకుండానే సొంతగా నడవడం ప్రారంభించింది. అంతేకాదు. పరుగుపందేల్లో పాల్గొనాలనేది పాప కోరిక. మొదట్లో అన్నిట్లో విఫలమైంది. కానీ వదిలిపెట్టకుండా అలా ప్రయత్నిస్తూనే వుంది. చివరికి పాల్గొన్న ప్రతి పోటీలో విజయం సాధించగలిగింది.

ఆమె ఎవరనుకుంటున్నారు? **విల్మా రుడాల్ఫ్**. మూడు ఒలింపిక్ బంగారు పతకాలు సాధించింది.



అతను ఓసారి న్యూస్ రీడర్ ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకి వెళ్లాడు. "అబ్బెబ్బే... నీ గొంతు అస్సలు బాలేదు. పైగా అంత పొడుగు పేరుతో నువ్వు పేరు తెచ్చుకోవడం కష్టం" అన్నారు.

కానీ తర్వాత ఏమైంది! అతను భారత దేశంలోనే గొప్ప నటుడయ్యాడు. గేలిచేసిన ఆ పొడవు పేరుతోనే పేరుప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. ఇంతకీ ఇతనెవరనుకుంటున్నారు?

అమితాబ్ బచ్చన్.

అది 1962వ సంవత్సరం. నలుగురు యువ సంగీతకారులు. ఓ రికార్డింగ్ కంపెనీ అధికారుల ముందు భయంభయంగా పాడారు. అధికారులను మాత్రం మెప్పించలేకపోయారు. వారికి ఈ కుర్రాళ్ల పాటే నచ్చలేదన్నారు.

తర్వాత ఏమైంది? వారే **'బీటిల్స్'** అనే రాక్ బ్యాండ్‌గా ఏర్పడి ప్రపంచ సంగీత సామ్రాజ్యాన్ని ఒక ఊపు ఊపారు.

చిరుజల్లుల్లో వేడి వేడి వడ

కొత్తిమీర వడ



కావలసిన పదార్థాలు

కొత్తిమీర - 200 గ్రా
శనగపిండి - పావుకిలో
ఉల్లిపాయలు - 100 గ్రా
పచ్చిమిర్చి - 4
అల్లం - చిన్న ముక్క
నూనె - వేయించడానికి సరిపడా
ఉప్పు - తగినంత
జీలకర్ర - తగినంత

తయారుచేసే పద్ధతి

కొత్తిమీరను శుభ్రంగా కడిగి తడి ఆరబెట్టాలి. తర్వాత సన్నగా తరగాలి. పచ్చిమిర్చిని దంచాలి. ఉల్లిపాయని సన్నగా తరగాలి. అల్లం ముక్కలు, జీలకర్ర కలిపి అంతటినీ ముద్ద కింద చెయ్యాలి. చిన్న చిన్న ముద్దలు చేసుకొని చేతిమీదో, ప్లాస్టిక్ కవర్‌మీదో వడల్లాగా చేసి నూనెలో వేయించాలి. వేడివేడిగా అల్లం చట్నీతో తింటే అదిరిపోతుంది.

గుమ్మడి పువ్వు పకోడి

కావలసిన పదార్థాలు

గుమ్మడి పువ్వులు - 25
శనగపిండి - పావుకిలో
కారం - కొంచెం
ఉప్పు - కొంచెం
జీలకర్ర - కొంచెం
సోడా - చిటికెడు
అల్లం - కొంచెం

తయారుచేసే పద్ధతి

శనగపిండిలో అల్లం నూరి వెయ్యాలి. ఉప్పు, కారం, జీలకర్ర, సోడా కలిపి కొంచెం చిక్కగా తయారుచెయ్యాలి. ఇందులో గుమ్మడి పువ్వులు తుంచి గానీ లేదా అలాగే గానీ వేసుకోవచ్చు. వీటిని బజ్జీలు మాదిరిగా జాగ్రత్తగా తీసి నూనెలో వేయించాలి. చేసేవాళ్ల నేర్పరితనాన్ని బట్టి ఈ పకోడి ఆకారం వుంటుంది. గుమ్మడిపువ్వులా అందంగా ఈ పకోడిని చేసుకోవచ్చు.



చవా వడ

కావలసిన పదార్థాలు

శనగపప్పు - పావుకిలో
ఉల్లిపాయలు - 100గ్రా
పచ్చిమిర్చి - 4
అల్లం - చిన్న ముక్క
ఉప్పు - తగినంత
జీలకర్ర - 1 స్పూన్
కొత్తిమీర - చిన్న కట్ట
నూనె - వేయించడానికి సరిపడా



తయారుచేసే పద్ధతి

శనగపప్పు కడిగి బాగా నానబెట్టాలి. తడి ఆరనిచ్చి రోట్లో వేసి దంచాలి. తడి తగలకుండా దంచాలి. మెత్తగా దంచితే బావుండదు. కచ్చాపచ్చాగా వుంటేనే బాగుంటుంది. మిరపకాయలు, అల్లం మెత్తగా నూరి కొత్తిమీర సన్నగా తరగాలి. ఉప్పు, జీలకర్ర వేసి మొత్తమంతా ఒక ముద్దకింద చెయ్యాలి. ఈ పిండిని వడల్లాగా చేసి నూనెలో వేయించాలి. తింటుంటే వుంటుందీ...ఛ్ చెప్పలేంగానీ చేసుకొని తిని చూడండి.

తోటకూర వడ

కావలసిన పదార్థాలు

తోటకూర - 200 గ్రా
ఉల్లిపాయలు - 2
పచ్చిమిర్చి - 4
పొట్టు మినపప్పు - పావుకిలో
ఉప్పు - తగినంత
జీలకర్ర - కొద్దిగా
అల్లం - కొద్దిగా
నూనె - వేయించడానికి సరిపడా

తయారుచేసే పద్ధతి

మినపప్పు బాగా నాననివ్వాలి. పొట్టు కడిగి బాగా మెత్తగా రుబ్బాలి. నీళ్ల తగలకుండా రుబ్బితే మంచిది. తోటకూర శుభ్రంగా కడిగి తడి ఆరబెట్టి చిన్నగా తరగాలి. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, తరిగి ఉంచుకోవాలి. అల్లం మెత్తగా నూరుకుని ఉప్పు, జీలకర్ర వేసి మొత్తమంతా ముద్ద చేయాలి. వడల్లాగా చేసి నూనెలో వేయించాలి. వేడివేడిగా తింటేనే మజా.



కేరళలో అందరికీ ఆరోగ్యం

-వి . రాజగోపాల్



మన రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం కింద కేవలం దారిద్ర్యరేఖకు దిగువనున్న (బిపిఎల్) కుటుంబాల వారు (తెల్లకార్డు ఉన్నవారు) మాత్రమే అర్హులు. ఈ పరిధి దాటిన మధ్య తరగతి కుటుంబాలకు ఆరోగ్యశ్రీ అందని ద్రాక్షే! ఒకవేళ అందినా, ఉన్నతస్థాయి వ్యక్తుల జోక్యం తరువాతే! కేరళలో దీనికి భిన్నమైన పద్ధతిలో ఆరోగ్య బీమా పథకాన్ని రూపొందించారు. బిపిఎల్, ఎపిఎల్ తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రజలందరిని ఈ పథకం కిందకు తీసుకువచ్చారు. అయితే, బిపిఎల్ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా ప్రీమియం మొత్తాన్ని బీమా కంపెనీకి చెల్లిస్తుంది. ఎపిఎల్ కుటంబాలకు చెందిన వారు తాముగా ప్రీమియం చెల్లించాల్సి వుంటుంది. ఐదుగురు సభ్యుల కుటుంబానికి సంవత్సరానికి 464 రూపాయల ప్రీమియం చెల్లించడానికి సిద్ధపడే ప్రతిఒక్కరికి ఆరోగ్యసౌకర్యాలు ఇక్కడ అందుబాటులో ఉన్నటే! దీనికి ఖర్చయ్యే నూరుశాతం మొత్తాన్ని కేరళ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. మరి ఆ వివరాలేంటో తెల్సుకుందాం.

ఆమె పేరు దేవకి. 40 సంవత్సరాల వయస్సు. త్రిషఉర్ జిల్లాలోని ఓల్లూరుగ్రామస్థురాలు. ఆమె భర్త కృష్ణన్ ప్రమాద వశాత్తు కొబ్బరి చెట్టుమీద నుండి పడి మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆమెకు 25వేల రూపాయల నష్టపరిహారం చెల్లించింది. వాస్తవానికి ఆమె భర్త ఏ కంపెనీలోనూ బీమా చెయ్యలేదు. సమగ్ర ఆరోగ్యబీమా పథకం అమలులో భాగంగానే ఈ మొత్తాన్ని బీమా కంపెనీ దేవకికి చెల్లించింది. బీమా పథకానికి ఒప్పందం కుదుర్చుకునే సమయంలోనే కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశలో చర్చలు నిర్వహించింది కేవలం ఆరోగ్య సమస్యలకు మాత్రమే పరిమితం కాకుండా బిపిఎల్ కుటుంబాల్లో ప్రమాదవశాత్తు సంభవించే మరణాలను పథకం పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. పలు దఫాల చర్చల తరువాత దీనికి యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించింది. ఇప్పటిదాకా పదుల సంఖ్యలో కుటుంబాలు ఈ తరహాలో లబ్ది పొందాయి.

ఆంధ్రప్రదేశ్‌లో హోరెత్తించే ఆరోగ్యశ్రీ పథకానికి కేరళ పథకం ఎలా భిన్నమైనదో అర్థం చేసుకోవడానికి ఈ ఒక్క ఊదాహరణ చాలదూ!



ప్రారంభం ఇలా ...!

వాస్తవానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో కేరళలో తొలుత రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన పథకం (ఆర్ఎస్‌బిఐ) ను కేరళలో ప్రారంభించారు. రాష్ట్రంలో మాదిరే తొలుత అది బిపిఎల్ కుటుంబాలకు మాత్రమే వర్తించింది. పథకం అమలులో ప్రయోజనాలను గుర్తించిన కేరళ ప్రభుత్వం ఆ పథకం పరిధిలోకి రాష్ట్రంలోని ప్రజలందరిని తీసుకురావాలని నిర్ణయించింది. దీనికోసం ప్రత్యేకంగా సమగ్ర ఆరోగ్య బీమా పథకాన్ని (సిహెచ్ఐఎస్ ను) రూపొందించింది. పథకం అమలుకోసం కేరళ సమగ్ర ఆరోగ్య ఏజెన్సీ (సిహెచ్ఐఎకె)ని ప్రారంభించింది. కేరళలోని ఎపిఎల్ కుటుంబాలవారందరిని పథకం పరిధిలోకి తీసుకురావడానికి సన్నాహాలు ప్రారంభించింది. గాంధీ జయంతిరోజైన అక్టోబర్ రెండు 2008న రాష్ట్ర ముఖ్యమంంతి అచ్యుతానంద్ ఈ పథకాన్ని ప్రారంభించారు. అప్పటినుండి పెద్ద సంఖ్యలో ఏపిఎల్ కుటుంబాలు కూడా ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నాయి. పథకంలో చేరిన వారందరికి స్మార్ట్‌కార్డును ప్రభుత్వం మంజూరు చేస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం ఈ ఏడాది మార్చి నాటికి 11.78 లక్షల బిపిఎల్ కుటుంబాలకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. బయో మెట్రిక్ పద్ధతిలో ఈ కార్డులను రూపొందించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతానికి బిపిఎల్, ఏపిఎల్ తరగతులకు చెందిన 35 లక్షల కుటుంబాలను ఈ పథకంలోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఆ దిశలో కృషి ఇప్పటికే ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుటుంబశ్రీ (మహిళా గ్రూపులు) బృందాలతో పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఇవీ ప్రత్యేకతలు ...!

రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్యశ్రీతో పోలిస్తే కేరళ సమగ్ర



ఆరోగ్యబీమా పథకం ప్రజలందరికి వర్తించడంతో పాటు మరెన్నో ప్రయోజనాలను అందిస్తోంది. కుటుంబ పెద్ద లేదా అతని జీవిత భాగస్వామి ప్రమాదవశాత్తు మృతి చెందితే 50 వేల రూపాయల వరకు నష్టపరిహారాన్ని బీమా కంపెనీ చెల్లిస్తుంది. అగ్ని ప్రమాదాల్లో కుటుంబపెద్ద లేదా అతని జీవితభాగస్వామి తీవ్రంగా గాయపడినా (60శాతంకుపైగా) అంతే మొత్తాన్ని బీమా కంపెనీ బాధిత కుటుంబసభ్యులకు అందచేస్తుంది. ఇవి రెంటిని కేరళ ప్రభుత్వం బీమా కంపెనీతో ప్రత్యేకంగా చర్చించి సాధించుకుంది. కాన్పులను కూడా ఈ ఏడాది నుండి ఈ పథకం పరిధిలోకి తీసుకురానున్నారు.

ఎంత మొత్తం ...!

రాష్ట్రంతో పోలిస్తే కేరళలో వైద్య ఖర్చు తక్కువే! ప్రభుత్వ, సహకార రంగ ఆస్పత్రులు పెద్ద సంఖ్యలో ఉండటంతో పాటు నాణ్యమైన వైద్య సేవలు కూడా అందిస్తుండటమే దీనికి కారణం. దీంతో సహజంగానే ప్రైవేటు ఆస్పత్రులు కూడా వైద్య చార్జీలను తక్కువగానే నిర్ణయించాల్సివచ్చింది. ఉదాహరణకు సిటి స్కాన్‌కు ప్రభుత్వ ఆస్పత్రిలో 500 రూపాయలు వసూలు చేస్తుండగా,

ప్రైవేటు ఆస్పత్రుల్లో మూడు వేల రూపాయలను తీసుకుంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే చెల్లింపులను మొత్తాలను ప్రభుత్వం నిర్దేశించింది. పథకం ప్రారంభించిన తొలిసంవత్సరంలో 30 వేల రూపాయల గరిష్ట పరిమితిని విధించింది. ఆ మొత్తంతోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒకస్థాయి సర్జరీలు సైతం జరిగిపోతుండటమే దీనికి కారణం. గుండె, కిడ్నీ ఆపరేషన్ల వంటివి నిర్వహించాల్సివచ్చినప్పుడు ఈ మొత్తం చాలకపోవడాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుండి ఈ మొత్తానికి మరో 70 వేల రూపాయలను అదనంగా చెల్లించాలని నిర్ణయించింది. అంటే గరిష్టమొత్తం లక్ష రూపాయలకు చేరింది. ఆస్పత్రుల్లో చేరిన రోగుల చికిత్సకోసం రోజుకు 500 రూపాయలు, ఐసియులో చేరితే వెయ్యి రూపాయలు ఆస్పత్రికి చెల్లించాలని నిర్ణయించారు. ఆస్పత్రులకు చెల్లించే ప్యాకేజి మొత్తంలో బెడ్‌ఛార్జీలు, నర్సింగ్, సర్జన్లు, అనస్థీషియన్స్, కన్సల్టెంట్లు, రక్తం, ఆక్సిజన్ తదితర అంశాలతోపాటు సర్జికల్ సామాగ్రి, మందుల ఖర్చును కూడా చేర్చారు. వచ్చే ఏడాది నుండి ఏంజియో ప్లాస్టీకి 30వేల రూపాయలు, యాంజియోగ్రామ్‌కు ఐదువేల రూపాయలు, ఒక్క సిట్టింగ్ డయాలిసిస్‌కు 750 రూపాయలు చెల్లించనున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులకు భారీ లబ్ది!

ఆరోగ్యబీమా పథకంతో ప్రభుత్వ ఆస్పత్రులు కేరళలో భారీగా లబ్దిపొందుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కొన్ని ప్రైవేటు అస్పత్రులు ముందుకు రావడంతో వాటిని కూడా ఈ పథకం కింద గుర్తింపు పొందిన ఆస్పత్రుల జాబితాలో చేర్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ పథకం పూర్తిగా కార్పొరేట్ మయం అయిన సంగతి తెలిసిందే. దానికి భిన్నంగా కేరళలో పెద్దసంఖ్యలో ప్రజానీకం ప్రభుత్వ ఆస్పత్రులకు సైతం వస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 1,42,700 మంది ఈ పథకాన్ని వినియోగించుకోగా వారిలో దాదాపుగా 50 వేల మంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేరిన వారే కావడం గమనార్హం. 44.84 కోట్ల రూపాయలను గత ఏడాది ఈ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయగా దానిలో 18 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆస్పత్రులకు చేరాయి. చేర్తాలలోని ప్రభుత్వ తాలుకా ఆస్పత్రే గత ఏడాది కోటిరూపాయలు పైగా క్లెయిమ్ చేసింది. కొట్టాయంలోని మెడికల్ కళాశాల ఆస్పత్రికూడా దాదాపుగా కోటిరూపాయలను క్లెయిమ్ చేసింది.

★



స్నేహ బంధమూ... ఎంత మధురమూ...

సృష్టిలో అద్భుతం స్నేహం. కులాలకు, మతాలకు, వర్ణాలకు, వర్గాలకు అతీతంగా ధనిక పేద తేడాలు లేకుండా ఇద్దరి మనసుల మధ్య అల్లుకుపోయే బంధం స్నేహం. స్నేహం అంకురిస్తే స్నేహితుడో, స్నేహితురాలో పుట్టుకొస్తారు. ఈ పదాల్లోనే "హితం" అనే శబ్దం వినపడుతుంది. అంటే స్నేహం వల్ల ఆ మనుషులు ఒకరి మంచిని మరొకరు కోరుకుంటారు. మరైతే మంచిని కోరుకోకపోతే స్నేహితులు కారా? అంటే ఖచ్చితంగా కారనే చెప్పాలి. అందుకే ఇద్దరు చెడ్డ వ్యక్తులు కూడా మంచిని కోరుకుంటూనే స్నేహితులు అవుతారు. ఇలాంటి మరెన్నో స్నేహ సౌరభాలు ఈ వారం అట్టమీది కథలో...

- బాసు

జీవితంలో స్నేహానికి అగ్రస్థానమే కాకుండా ఉన్నత విలువ కూడా వుంటుంది. కల్మషం లేని మనసులు మాత్రమే విలువైన స్నేహంతో ఉంటాయి. స్నేహం చేస్తూనే ద్రోహం చేసే వ్యక్తులు కూడా ఉండకపోరు. ఎందుకంటే స్నేహంలో మోసపోయినంతగా జీవితంలో మరెప్పుడూ ఎవ్వరూ మోసపోరు. అందుకే స్నేహం మాటున ద్రోహం తలపెట్టే వ్యక్తులను ఎవ్వరూ క్షమించలేరు. నమ్మకద్రోహంతో విలువైన స్నేహాన్ని కోల్పోతే అది జీవితాంతం ఆ వ్యక్తులను బాధిస్తుంది. కర్కోటకులైనా సరే స్నేహానికి విలువనిచ్చి ద్రోహానికి తలపడకపోవడమే స్నేహం యొక్క గొప్పదనం.

చిగురించే స్నేహాలు

స్నేహం మంచి వ్యక్తుల మధ్యే చిగురించాలనే నిబంధనలేవీ లేవు. మంచి-మంచికి మధ్య, చెడు-చెడుకి మధ్య, మంచి-చెడుకి మధ్య కూడా స్నేహాలు మొదలుకావచ్చు. ఇద్దరు చెడ్డవారి మధ్య స్నేహం కూడా 'మంచి'గానే వుంటుంది. స్నేహం విషయానికొచ్చేసరికి మంచివాడితో చెడ్డవాడిస్నేహం కూడా మంచిగానే నడుస్తుంది. కానీ చాలామంది చెబుతారు స్నేహాలు ఎప్పుడూ మంచివారితోనే చేయాలని. వ్యక్తుల్లో 'మంచివారు' అనుకున్న వ్యక్తుల మనసు కూడా మంచిగా వుండాలి. దానిని మనం అంచనా వేయలేం. కొలవలేం. అయితే వారితో కొంతకాలం గడిపిన తర్వాతే ఒక అంచనాకి వచ్చి స్నేహం చేయడం మొదలు పెడతారు. ఇదే విధంగా చెడు చేసేవారి మనసు కూడా స్నేహం కోసం మంచిదై వుండవచ్చు. అలాంటి వారితో స్నేహం చేయడం వల్ల అందరి దృష్టిలో చెడ్డవారిగా ముద్రపడిపోతాం. అప్పటికీ స్నేహం విలువ స్నేహందే.

స్నేహంలో పడడం

స్నేహమనేది జీవితాంతం తోడుండే నీడ. అందుకే చిన్నతనం నుండి పండుతనం వరకు స్నేహాన్ని ఎందరికైనా పంచుతూనే ఉంటాము. కాని నిజమైన స్నేహితులుగా మాత్రం కొందరే మనసులో నిలిచి వుంటారు. నిజమైన స్నేహితులు బలమైన కారణాలతో మనసును ఆకట్టుకోవడం వల్ల వారు జీవితాంతం తోడులా నీడలా అనిపిస్తారు. చిన్నతనంలో పాఠశాలకు వెళ్లినప్పుడు, మధ్య వయసులో ఉద్యోగం చేస్తున్నప్పుడు, యుక్తవయసులో హయ్యర్ స్టడీస్ చేస్తున్నప్పుడు కొంతమంది స్నేహితులు దొరుకుతారు. మనం నివసించే ప్రదేశంలో, చేసే ప్రయాణాల్లో మరికొందరు స్నేహితులుగా ఆకర్షిస్తారు. అయితే బాల్యస్నేహానికి వున్న విలువే వేరు. ఎందుకంటే అది ఎటువంటి కల్మషాలు లేని స్నేహం. కాబట్టే ఆ స్నేహితులను ఎప్పటికీ మరచిపోలేం. స్నేహంలో పడడానికి చిన్న, పెద్ద, స్త్రీ, పురుష అనే బేధాలు లేకపోవడం వల్ల స్నేహం చకచకా అల్లుకుపోతుంది.

మధురానుభూతులను పంచే స్నేహం

స్నేహమంటేనే మధురం. అలాంటి స్నేహితులలో గడిపిన కాలం, పంచుకున్న ఆనందం ఎవ్వరూ ఎప్పటికీ మరచిపోలేరు. బాల్యంలో పంచుకున్న కాకెంగిళ్లు, యుక్తవయసులో చేసిన అల్లర్లు, పోటీలు, మధ్య వయసులో ఎదుర్కొన్న ఆటుపోటులు స్నేహానికి



గీటురాయిగా
మిగులుతాయి. అందుకే కారణాలేవైనా స్నేహానికి దూరమైనా ఆ మధురానుభూతులు వారి స్నేహాన్ని కలకాలం పవిత్రంగా కాపాడతాయి.

స్నేహం మధురమైన అనుభూతులనే కాదు విషాదాన్ని కూడా అందిస్తుంది. స్నేహం ముసుగులో మోసపోయినప్పుడు, స్నేహితులు శాశ్వతంగా దూరమైనప్పుడు పడే వేదన వర్ణనాతీతం. కానీ కొన్ని సమయాల్లో స్నేహం అందించే ఊరట జీవితంలో కొండంత మానసిక ధైర్యాన్ని కూడా అందిస్తుంది. కష్టసుఖాల్లో తోడూ నీడగా నిలిచే స్నేహమే నిజమైనది. అందుకే ప్రతిమనిషి స్నేహం కోసం తపిస్తాడు. జీవితంలో అన్ని బంధాలకంటే స్నేహబంధానికే ఎక్కువ విలువనిస్తారు. అంతటి మహత్తర శక్తి స్నేహంలో నిక్షిప్తమై వుంది. అందుకే స్నేహానికి దూరం కావల్సివస్తే అంతకంటే విషాదం మరొకటి వుండదు. స్నేహవియోగం, స్నేహవిరహం తలచుకుంటే విషాదం, నెమరువేసుకుంటే మధురం.

సాధనాలు

స్నేహం ఎప్పుడు ఎక్కడ ఎలా పుడుతుందో ఖచ్చితంగా చెప్పలేము. పుట్టిన స్నేహాలన్ని గిట్టేంత వరకు నిలవకపోవచ్చు. అందుకే అలా నిలిచే స్నేహాలే ప్రాణ స్నేహాలు. ప్రతిమనిషి జీవితంలో అనేక సందర్భాల్లో సమయానుసారంగా తాత్కాలిక స్నేహాలు పొందుతూనే వుంటాడు. పాఠశాల, కాలేజీ, ఆఫీసు, పబ్లిక్ ప్లేసుల్లో స్నేహాలు సహజంగా పుడుతుంటాయి. ఇవన్నీ ఒకప్పుడు తరచూ కలుసుకోవడం వల్ల ఉత్తరాలు రాసుకోవడం వల్ల కొనసాగుతూ వుండేవి. నేడు సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా అందుబాటులోకి రావడం వల్ల స్నేహం ప్రపంచ హద్దులను తాకుతుంది. సెల్‌ఫోన్లు, చిట్ చాట్ల ద్వారా స్నేహం విస్తృతంగా మనసులను పెనవేసుకుపోతుంది.

స్నేహ సౌధానికి పిల్లర్లుగా అనేక సాధనాలు నేడు ఉపయోగపడుతున్నాయి.

నిబంధనలు వున్నాయా!

స్నేహానికి పరిధులూ, ఆటంకాలూ లేనట్టే నిబంధనలూ లెక్కలూ, నిర్వచనాలూ వుండవు. అటువంటివన్నీ సరదాగా ఎవరికి వారు తయారు చేసుకున్నవే. ఎప్పుడైతే మానవ సంబంధాలు ప్రారంభమౌతాయో వాటన్నిటిలో అవాంఛనీయమైన కోపాలు కనిపిస్తాయి. స్నేహాల్లో ద్వేషాలూ, కోపాలు, తాపాలు, కొట్లాటలూ, కలిసిపోవడాలూ, మొహమాటాలూ, మర్యాదలూ, గౌరవాలూ, మన్ననలూ, మోసాలూ... అన్నీ వుండే అవకాశముంది. అలాంటి పరిస్థితులు ఎదుర్కొన్న, అనుభవించిన స్నేహితులు చాలా చోట్ల తారసపడతారు.

స్నేహంలో నిజమెంత?

ఈ ప్రశ్న నేడు ఎక్కువగా వేధిస్తుంది. ఎందుకంటే సాంకేతిక విప్లవం పుణ్యమాని స్నేహం



నేడు ప్రపంచ హద్దులను తాకుతుంటే స్నేహం విలువలోని నిజానిజాలను అంచనా వేయడం కష్టమైపోతుంది. ఈ విషయంలో స్నేహం ముసుగులో అనేక మోసాలు కూడా జరుగుతున్నాయి. కాబట్టి స్నేహితులను పెంచుకోవడం ముఖ్యంకాదు. మంచి స్నేహాలను అంచనా వేసుకోవడం మంచిదని భావించాలి.

తాత్కాలిక స్నేహాలను సాధ్యమైనంత వరకు తుంచుకోవడం మంచిది. ఎందుకంటే వీటిలో స్నేహితుల మధ్య భావాలు మరీ విరివిగా పంచుకోబడవు. తాత్కాలిక స్నేహాలు మంచివి కావన్న భావన కంటే వాటిలో మంచి ఎంత అనేది అంచనా వేయగలిగే శక్తి వుంటేనే వాటిని కొనసాగించాలి. తాత్కాలిక స్నేహాలను ఈనాడు కొనసాగించడానికి అనేక సాధనాలు విస్తృతంగా వున్నాయి. అంతే స్థాయిలో మోసం కూడా పొంచివుంది.

స్నేహంలో నిజమెంత? అన్న విషయం స్త్రీ పురుషుల స్నేహంలో మరింతగా ప్రాధాన్యతను కలిగివుంది. స్త్రీ పురుషుల్లో ఇరువురూ స్నేహం పేరుతో మోసం చేసుకునే సంఘటనలు మనకు అనేకంగా కనిపిస్తాయి. అంతేకాదు స్త్రీ పురుషుల మధ్య స్నేహమంటే అది ప్రేమగా మారిపోయిన సంఘటనలు, అపవాదులకు గురిచేసే సందర్భాలు అనేకంగా కనిపిస్తాయి. సమాజంలో స్త్రీ పురుషుల మధ్య స్నేహం ఎప్పటికీ ఒకింత చిన్న చూపుగానే మిగిలిపోవడం దురదృష్టకరం.

దూరమైనా...

వ్యక్తిగత జీవితాల్లో మార్పులు జరగడం సహజం. ఇవి మనల్ని ఎక్కడెక్కడికో తీసుకెళ్లి పడేస్తుంటాయ్. ఇటువంటప్పుడే భౌతిక దూరాలు పెరుగుతాయి. బరువు గుండెలూ, నిర్వేదాలూ, విచారాలు మామూలే. కానీ స్నేహం మాత్రం పల్చబడదు. రోజువారీ పలకరింపులు లేకపోయినా చాన్స్ దొరికితే చాలు దూరంగా వున్న మిత్రులతో మాట్లాడేస్తుంటాం. ఇక్కడి సంగతులు చెప్పేసి

స్నేహమంటే ఇదే!

కొందరి దృష్టిలో స్నేహానికి కొలమానాలు చాలానే ఉన్నాయి. కొందరు డబ్బు కోసం స్నేహం చేస్తే మరికొందరు ధన, ద్రవ్యం కోసం చేస్తుంటారు. ఇలా చెప్పుకుంటూపోతే చాలా రకాల స్నేహాలుంటాయి. కాని ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా తోటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు, సమస్యలు వచ్చినప్పుడు, కదలలేని స్థితిలో పడున్నప్పుడు ప్రతిఫలాన్ని ఆశించకుండా సాయం చేసేవారే నిజమైన స్నేహితులు. అలాంటివారు ఎంతమంది ఉంటారు చెప్పండి. ఆ కొద్దిమందిలో మహేష్ ఒకడు.

ఆ స్నేహగాథ ఏంటో తెలియాలంటే... మనం ఇప్పుడు మెదక్ జిల్లా మునిపల్లి మండల పరిధిలోని తాటిపల్లి గ్రామానికి వెళ్లాలి. పెంటాగౌడ్, లక్ష్మమ్మలకు ముగ్గురు సంతానం. వారిలో చిన్నవాడు ఈ అఖిల్‌గౌడ్. ఇతను ఆరేడు సంవత్సరాలు వచ్చే వరకు అందరిలాగానే ఆరోగ్యంగా పెరిగాడు. ఆడుతూ పాడుతూ తోటి పిల్లలతో పాటుగా స్కూలుకెళ్లేవాడు. స్థానిక శ్రీ విజయ పబ్లిక్ స్కూల్లో నర్సరీ నుంచి రెండో తరగతి వరకు చదివాడు. అదే సంవత్సరంలో (సుమారు మూడు సంవత్సరాల క్రితం) ఆ చిన్నారికి మాయదారి పోలియో సోకింది. దీంతో నరాల బలహీనత రోజురోజుకు ఎక్కువై కదలలేని స్థితికి తీసుకొచ్చింది. తల్లిదండ్రులు అఖిల్‌ను ఎన్ని ఆస్పత్రులకు తిప్పినా నయం కాలేదు. చదువుకు దూరమై కదలలేని స్థితిలో మంచాన పడ్డాడు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం అప్పుడు మంచి ఉత్సాహంగా నడుస్తోంది. అందులో భాగంగా అదే గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గ్రామ సర్పంచ్ బడికెళ్లని పిల్లల కోసం ఇల్లిల్లు తిరిగి గాలిస్తున్నారు. అప్పుడు వారికి అఖిల్ కన్పించాడు. వారు వెంటనే తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లాడిని పాఠశాలకు పంపితే వికలాంగుల సంక్షేమం కింద మూడు చక్రాల సైకిల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. దీంతో తల్లిదండ్రులు ఒప్పుకున్నారు. రెండో తరగతిలో చేర్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ప్రధానోపాధ్యాయుడు, గ్రామ సర్పంచ్ సైకిల్ ఇప్పించారు. ఇంతవరకు బానేవుంది. మరి అఖిల్‌ను పాఠశాల వరకు ఎవరు తీసుకెళ్లాలి. రెక్కాడితే గాని డొక్క నిండని ఆ తల్లిదండ్రులకు అది రోజు సాధ్యమయ్యే పనేనా? కాదు. కానీ అది సాధ్యమే అని నిరూపించారు మహేష్‌కుమార్, ఆకాష్‌కుమార్, విజయ్. (వీరిది అదే గ్రామం. శ్రీ విజయ పబ్లిక్ స్కూల్ పాఠశాల నిర్వాహకుల సంతానం). కొద్ది రోజులకే ముగ్గురూ అఖిల్‌కు ప్రాణ స్నేహితులయ్యారు. ఎలాగైనా సరే అఖిల్ చదువుకు సహకరించాలనుకున్నారు. ప్రతిరోజు అఖిల్‌కు హోంవర్క్‌లో సాయమందించడం, ఆటపాటలతో అలరించడంతోపాటు ప్రతి రోజు పాఠశాలకు తీసుకెళ్లడం, తీసుకురావడం మహేషే చేస్తాడు. ఇలా వీరిని చూసినవారి నోటెంట వచ్చే మాటేంటో తెల్సా! "స్నేహమంటే ఇదేరా" అని.

పి. యాదయ్య, మునిపల్లి.

అక్కడి విశేషాలు అడిగిమరీ చెప్పించుకుంటుంటాం. కష్టాలేమైనా వుంటే చెప్పి పంచుకొని మనసు తేలికచేసుకుంటాం. సంతోషకరమైన విషయం ఏదైనా వుంటే వెనువెంటనే పంచుకొని మరింత ఆనందం పొందుతుంటాం. వయసు, కాలంతోపాటు స్నేహబంధంకూడా బలపడుతుంటుంది.

స్నేహితులకు ఓ రోజు

స్నేహితుల రోజును ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకుంటారు. 1935లో అమెరికాలో జాతీయ స్నేహ దినోత్సవంగా ఇది ప్రారంభమైంది. మెల్లమెల్లగా ఇది అంతర్జాతీయ సంబరంగా మారింది. నిజానికి కొన్నింటికి ప్రత్యేక ప్రస్తావన అవసరమే లేదు. అలాంటి వాటిలో అందమైన స్నేహం ఒకటి. అయినా ఎన్నో రకాల రోజులు ప్రత్యేకంగా ఏర్పరచుకున్నట్టే దీనినీ ఆచరిస్తున్నారు. రాఖీ రోజును మణికట్టుకు కట్టే తాళ్లతో అన్నాచెల్లెళ్ల బంధాన్ని ఏర్పరచుకున్నట్టు, బలోపేతం చేసినట్టు .... ఫ్రెండ్షిప్‌డే నాడు ప్రత్యే ఫ్రెండ్షిప్ బ్యాండ్లను ధరించడం ఫ్యాషనైంది. ఇదంగా కుర్రకారు వ్యవహారం.

చాలా దేశాలు జులై 20ని స్నేహితుల దినోత్సవం (ఫ్రెండ్షిప్ డే) గా జరుపుకుంటాయి.

మహిళా స్నేహ దినోత్సవం ఆగస్టు మూడవ వారం

అంతర్జాతీయ స్నేహమాసం ఫిబ్రవరి

పాత, కొత్త స్నేహితుల వారం మే మూడవ వారం జరుపుకుంటాయి.

బిగ్ బిజినెస్

ఒక్కసారి స్నేహానికి పట్టాభిషేకం జరిగితే అది జీవితాంతం పండగ జరుపుకుంటూనే వుంటుంది. ఇలాంటి స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి నేడు మార్కెట్‌లో అనేక ఉత్పత్తులు పోటీపడుతున్నాయి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వ్యాపారం చేసుకోవాలని చూస్తున్నాయి. మేసేజ్ ఆఫర్లు , గ్రీటింగ్ కార్డులు, గిఫ్ట్ హ్యాంపర్లు కోకొల్లలుగా ఈ సీజన్‌లో స్నేహితులను ఉక్కిరి బిక్కిరి చేస్తాయి. చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకూ అందరూ వీటి ఎరలకు గురయ్యేవారే ఎక్కువ. చిన్నవాళ్లైతే ఫ్రెండ్షిప్ బ్యాండ్లతో మొదలెడతారు. పెద్దలైతే తమ తాహతుకు తగ్గట్టు బహుమతులు కొనుగోలు చేస్తారు. స్నేహానికి ఒక్క పలకరింత చాలు అనుకుని సరిపెట్టేసుకునే రోజులనుండి ప్రపంచంలో స్నేహం ఎక్కడ వున్నా అద్భుతమైన కానుకలతో అలరించే స్థితికి మన సాంకేతిక పరిజ్ఞానం పెరిగినందుకు సంతోషించాలో! విచారించాలో!!

టెక్ స్నేహం

తనివి తీరా మాట్లాడకోవడమే కాకుండా మనసారా స్నేహితులను చూసి మురిసిపోయే ఆన్‌లైన్ వీడియో చాటింగ్ కూడా ఎందరినో ఆకట్టుకుంటోంది. అందుకే ఈనాడు స్నేహితులు ఎంత ఎడబాటునైనా ఇట్టే అధిగమించగలుగుతున్నారు. స్నేహ మాధుర్యాన్ని కలకాలం పొందగలుగుతున్నారు. ఇద్దరి మధ్య అవతరించే స్నేహం తరతరాలుగా కుటుంబాల మధ్య అల్లుకుపోవడం స్నేహానికి వున్న గొప్ప గుణం.

సాహిత్య పట్టాభిషేకం

విలువైన స్నేహాన్ని కీర్తిస్తూ కవులు, కవయిత్రులు ఎప్పటికప్పుడు కలం బలంతో సాహిత్య పట్టాభిషేకం చేస్తూనే వున్నారు. వన్నె తరగని ఈ పదం సృష్టిలో వున్నంతకాలం సాహితీ ప్రియులకు నిజంగానే పండుగే. స్నేహమేరా జీవితం.... స్నేహమేరా శాశ్వతమన్న, స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అన్నా, స్నేహ బంధమూ... ఎంత మధురమూ అన్నా అన్నీ అక్షర సత్యాలే. అందుకే స్నేహం ఇద్దరు మిత్రులు రాసుకునే శిలాశాసనం. దాని ముందు తలవంచి స్నేహామృతాన్ని జీవితాంతం ఆస్వాదించాలి. అప్పుడే స్నేహానికి నిజమైన విలువ, పండుగ. ★

మట్టివాసన వేస్తున్న కథలు



కొత్త దుప్పటి, సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి,
వెల: 120-00, ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 4-1-435, విజ్ఞాన భవన్, బ్యాంకు స్ట్రీట్, హైదరాబాదు - 500 001.

సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి 'కొత్త దుప్పటి' సంపుటిలోని కథలు ఆద్యంతం మట్టి వాసన వేస్తున్నాయి. కథల్ని చదివాక రచయిత 'సాహిత్య వ్యవసాయం' బాగా చేస్తారనిపిస్తోంది. సంపుటిలోని తొలికథ 'కొత్త దుప్పటి'లో రైతులు పొలానికి కావలి కాసే పరిస్థితులు ఎలా ఉంటాయో కళ్లకు కడుతూనే మనుషుల మధ్య అనుబంధాలు ఏవిధంగా స్వార్థాన్ని నింపుకున్నాయో వివరించారు. 'ఒక్క వాన చాలు' కథలో 'మనిషిని తడిపే వానేగాని మట్టిని తడిపే వాన కాదు' అన్న వాక్య ప్రయోగం రైతు వాన కోసం పడే తపనను తెలియజేస్తుంది. 'తడి', 'వాళ్లు మా పార్టీ కాదు', 'చనుబాలు', 'అంటు', 'దెబ్బ' కథల్లోని వాన రాకడ, ప్రాణం పోకడను గమనిస్తే సీమ ప్రాంతాల్లోని రైతుల బతుకుపోరాటం తెలుస్తుంది. అలాగే 'తడి', 'కన్నీటి కత్తి', 'కొమ్ములు', 'దెబ్బ', 'వీరనారి', 'భయం నీడ', 'వీర మరణం' చదివితే కుటుంబాల మధ్య కక్షలూ, కార్పణ్యాలు ఎక్కడ, ఎలా, ఎందుకు ఆరంభమవుతాయో, ఎలా రూపాంతరం చెందుతాయో, వాటి మధ్య స్త్రీలు పడే బాధలు కన్నీరు పెట్టిస్తాయి. ఎండిపోతున్న గుండెల్ని మన కళ్లముందు పెట్టి, ప్రతిగా మన గుండెలు చెమ్మగిల్లేలా చేశారు రచయిత. 'నేర్చుకో' కథలో డాక్టరు పాత్రలో వట్టిపోయిన మానవత్వాన్ని, 'రాలిన చింతపండు'లో మధ్యతరగతి ఇల్లాలి మనస్తత్వాన్ని చాలా హృద్యంగా చిత్రీకరించారు. 'కొడుకు-కూతురు'లో తండ్రి 'కొడుకు ప్రేమ' దాన్నే చూపిస్తుంది. 'చనుబాలు'లోని కథకుడి న్యూనతాభావం, 'దిగంబరం'లోని ఒకప్పటి ఆస్తిపరుడు, పని చొక్కా వదలి, ఖద్దరు చొక్కా తొడుక్కుని రాజకీయ మత్తులో మునిగిన వెంగళరెడ్డిదీ, 'కొక్కొరొకో'లోని మూర్తెన్న, 'అంటు'లోని కొండన్న వంటి వారి తడి గుండెల్ని మన ముందుంచారు రచయిత. ఇలాంటి ఎన్నో పాత్రల్ని తన కథల్లో సృష్టించి కళ్లు చెమ్మగిల్లేలా చేశారు రచయిత. సామాజిక కోణం నుండి చూస్తే కథల చిత్రీకరణలో అగ్ర కులస్తులను వంచనాపరులుగా, పీడకులుగా, బడాయిపోయే వారిగా నిర్ద్వంద్వంగా సృష్టించారు. నా వాళ్లే కదా అని ఆయన వదిలిపెట్టకపోవడం ఆయనలోని సామాజిక న్యాయం వెల్లడైంది.

ఈ కథల సంపుటిలో మరో విశేషమేమిటంటే ఇవన్నీ మన చుట్టూ ఉన్న, మనకు తెలిసినవారి కథలే అనిపిస్తాయి. కథన శైలి చదివించేలా ఉంది. అలాగే రాయలసీమ వ్యవహారికం, జీవనశైలి ప్రతిబింబించే విషయాలు పేర్కొనడం తెలియనివారికి తెలియజేసినట్లున్నాయి. 'ఉడకేసిన ఆనపకాయల బుట్టను ముందేసుకుని తినడం, ఎంద్రకాయల చారు, ఉసుర్లు వేయించి ఉలవ గుగ్గిళ్ళల్లో కలుపుకొని జేబులో పోసుకుని తినడం, సొద్దసొత్తేలు, చేపల పులుసు, చింతచివురు, పాత చింతపండు ఊరుమిండి, సంగటి' వంటి సీమ వంటల్ని రచయిత తన కథల ద్వారా రుచి చూపించారు. 'జొన్నరొట్టెల్ని అప్పుడే పిండుకొచ్చిన జుంటితేనెలో ముంచి నోటబెట్టుకోవడం' అన్న ప్రయోగం నోరూరించింది. 'బొంగరాలు, తొక్కుడు బిళ్ల, కుంటిల్లు, గిజికోలు, గోలుగుండ్లాట' సీమలో ఆడే ఆటలని పరిచయం చేసినట్లైంది. మాండలిక పదాల ప్రయోగంతో తెలుగు మాట్లాడే ఆ ప్రాంతం యొక్క సామాజిక, సాంస్కృతిక నేపథ్యాలను రచయిత తెలియజేశారు. కొన్ని కథల్లో ముగింపులు చాలా వరకూ నిగూఢంగా ఉన్నాయి. వైవిధ్యభరితమైన కథలను రాసిన రచయిత ముగింపులో కొన్ని కథల్లో సముచిత పరిష్కారాన్ని చూపించారు. మున్ముందు ఆయన రాసే కథల్లో దీన్నే కొనసాగిస్తారని ఆశిద్దాం.

- శాంతిశ్రీ

కొత్త పుస్తకాలు

మహిళా ఉద్యమాలపై స్త్రీవాద విశ్లేషణ



స్త్రీవాద రాజకీయాలు, వర్తమాన చర్చలు
సంపాదకులు: రమ మెల్కోటె, కె. సజయ, పేజీలు: 367, వెల: రూ 100/-, ప్రతులకు: అన్వేషి రిసెర్చ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్, 2-2-18/49, దుర్గాబాయిదేశ్‌ముఖ్ కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్ - 500 013.

మహిళలు అన్ని రంగాల్లోకి ప్రవేశిస్తున్నారు. పురుషుడితో సమానంగా విజయాలు సాధిస్తూ దూసుకుపోతున్నారు వంటి విషయాలు విన్నప్పుడు సంతోషం కలుగుతుంది. అది కొంతవరకు నిజం కూడా. వెంటనే వర్తమాన సమాజంలో మహిళలపై కొనసాగుతున్న వివక్ష, హింస, అత్యాచారాల పర్వం కళ్ళ ముందు ప్రత్యక్షమై సంతోషం విషాదంగా మారుతుంది. ఈ పరిస్థితులు మారాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటారు. అయితే మార్పు ఎలా వస్తుంది? అది అవగాహనలోకి రావాలంటే చరిత్రలో జరిగిన విషయాలను తెలుసుకోవడమే మార్గం. సమాజంలో నేడు పరిమితంగానైనా మహిళలు భాగస్వామ్యం పొందగలుగుతున్నారంటే చరిత్రలో జరిగిన ఉద్యమాలు, పోరాటాలే కారణం. వ్యవస్థ పరిణామంలో మహిళలు అట్టడుగుకు నెట్టివేయబడ్డారు. ఇటీవలి శతాబ్దాలలో మాత్రమే సామాజికంగా స్త్రీని వ్యక్తిగా గుర్తించడం ప్రారంభమయ్యింది. ఆధునిక ఉద్యమాలలో ఈ క్రమం వేగవంతమయ్యింది. చరిత్రలో జరిగిన సాంఘిక ఉద్యమాలను అర్థం చేసుకుంటేనే గాని వర్తమాన సమాజం నిర్వర్తించాల్సిన పాత్ర అర్థం కాదు. ప్రపంచవ్యాప్తంగానూ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో జరిగిన ఉద్యమాల చరిత్రను చదివినప్పుడే వర్తమాన, భవిష్యత్ కర్తవ్యాల పట్ల అవగాహన పెరుగుతుంది.

అన్వేషి సంస్థ వారు వెలువరించిన 'స్త్రీవాద రాజకీయాలు, వర్తమాన చర్చలు' పుస్తకం అటువంటి అవగాహన ఇవ్వడానికి తోడ్పడుతుంది. ప్రపంచవ్యాప్త మహిళా ఉద్యమాల నుంచి మన రాష్ట్రంలో జరిగిన ఉద్యమాల చరిత్ర వరకూ ఈ పుస్తకంలో స్థూలంగా పొందుపర్చారు. వివిధ దృక్పథాలతో సాగిన మహిళా ఉద్యమాలన్నింటినీ స్త్రీవాద కోణంలోంచి చర్చించిన వ్యాసాల సంకలనమిది. వ్యాసకర్తలంతా ప్రధానంగా స్త్రీవాద దృక్పథం కేంద్రంగా మహిళా ఉద్యమాలను విశ్లేషించారు. అందువల్ల ఆ మేరకు పరిమితులున్నప్పటికీ మహిళా ఉద్యమాల చరిత్ర క్రమం పాఠకులకు స్థూలంగా అవగాహన కొస్తుంది.

ఊర్వశి బుటాలియా రాసిన 'మరుగుపడిన చరిత్రలు' దేశవిభజన జరిగినప్పుడు మతపరమైన విద్వేషాగ్నికి ఆహుతైన మహిళల చరిత్రను వివరిస్తుంది. ఆనాటి సంఘటనల ఆధారంగా మహిళల సమస్యలను చర్చిస్తూ అనేక కోణాలను వెలుగులోకి తెస్తుంది. ఈ వ్యాసం కొన్ని కొత్త కోణాలను పాఠకులకు అందిస్తుంది. కుటుంబ హింస గురించి, మహిళలు- భూమి సమస్య గురించి, జెండర్ గురించి, స్త్రీల ఆరోగ్యంపై రాసిన వ్యాసాలు అవగాహనను పెంచుతాయి. ప్రధానంగా భారతదేశంలో మహిళల ఉద్యమాల పరిణామాన్ని వివరించే వ్యాసాలు చాలా విషయాలు తెలియజేస్తాయి. రాజారామమోహన్‌రాయ్ సంస్కరణ ఉద్యమం మహిళలను ఏ విధంగా జాగృతపరిచిందీ, ఆ తరువాత జాతీయోద్యమంలో పెద్దయెత్తున మహిళలు పాల్గొనడం, స్వాతంత్ర్యానంతరం మహిళా పోరాటాలు, 1980లలో ప్రాచుర్యంలోకి వచ్చిన స్త్రీవాద ధోరణి ఒక క్రమపద్ధతిలో ఈ పుస్తకం వివరిస్తుంది.

సైద్ధాంతిక స్థాయిలో లోతైన చర్చ ఈ వ్యాసాలలో కనిపిస్తుంది. వివిధ దృక్పథాలతో ఉద్యమాలను నిర్వహిస్తున్న మహిళలే కాకుండా మహిళా ఉద్యమాల గురించి తెలుసుకోగోరే అందరికీ ఈ పుస్తకం ఉపయోగపడుతుంది.

-వీరప్రసాద్

కథ

ఖూనీ

- వెంకట సుబ్బారావు కావూరి

అర్ధరాత్రి దాటి అప్పటికి పావుగంట గడిచింది. డిసెంబరు మాసపు చలిగాలి వణుకు పుట్టిస్తోంది. హైదరాబాదు శివారులోని చైతన్యపురిలో వీధి దీపాల వెలుగుల్ని మంచు తెరలు అడ్డగిస్తున్నాయి. ఎక్కడన్నా ఒకటీ అరా ఇళ్లలో తప్ప అలికిడి సద్దుమణిగింది. గూర్ఖా లారీ టకటకలు ఉండుండి ప్రతిధ్వనిస్తున్నాయి. లారీ చప్పుళ్లకు కుక్కలు బౌభౌమంటూ ప్రతిస్పందిస్తున్నాయి. "నీ తోలు వలుస్తాం" అన్నట్లుగా ఎగిరెగిరి దూకుతున్నాయి. దేవాలయం వీధి మొగదల్లో ఉన్న మానస బహుళ అంతస్తుల భవనంలోని శరత్‌బాబు నివాసంలో ఇంకా దీపాలు వెలుగుతున్నాయి. ఉయ్యాల మంచంమీద మీద అడ్డదిడ్డంగా పడుకుని చదువుకుంటున్నాడు శరత్‌బాబు. రచయిత కర్లపాలెం హనుమంతరావు 'తెలుగు తక్కువతనం' శీర్షికతో ఆనాటి దినపత్రికలో రాసిన వ్యాసాన్ని దీక్షగా చదువుతున్నాడు. "రాళ్లులేని బియ్యమైనా చౌకధరల దుకాణాల్లో దొరకటం తెలికేమోగానీ దొరల భాష దొర్లని తెలుగు పలుకులు వినటం దుర్లభంగా ఉంది". మొదటి వాక్యం చదవటంతోనే "ఈ కర్లపాలెం ఎవరోగానీ ఇన్నాళ్లుగా నేను పడుతోన్న వేదనను అర్థం చేసుకున్నాడల్లే ఉంది" అనుకున్నాడు మనస్సులో. "తెలుగు పంతుళ్లకు సైతం తెలుగులో సంతకం చేయటం నామోషీ" "అబ్బబ్బ ఎంత బాగా చెప్పాడో" ఆనందం పట్టలేక పైకే అనేశాడు. రచయితకు జేజేలు పలికాడు. వ్యాసం చదవటం పూర్తయ్యేసరికి శరత్‌బాబును మాతృభాషాభిమానం పూర్తిగా ఆవరించింది. ఏదో తెలియని ఆవేశం అతడిని ఉక్కిరిబిక్కిరి చేసింది. మాతృభాష మృతభాషయితే తెలుగు జాతి బానిస బంధాల్లోకి చేరినట్లే. సొంత భాషను కోల్పోయిన జాతి తన సంస్కృతినీ, సంప్రదాయాలనూ చేజార్చుకోకతప్పదని శరత్‌బాబు దృఢాభిప్రాయం. చివరకు వ్యక్తికీ, సంఘానికీ ముఖ్యమయిన ఆలోచనలు సైతం పరాయీకరణ పొందుతాయని అతని భయం. పగలంతా కంప్యూటరుతో కుస్తీపట్టిన మనసు విశ్రాంతి కోరుకుంటున్నట్లుగా ఆవలింతలు మొదలయ్యాయి. ఆలోచనలు గింగరాలు తిరుగుతూ నిద్రను చెడగొడుతున్నాయి."ఏదో ఒకటి చేయాలి" అనుకుంటూ కళ్లు మూసుకున్నాడు.

***

గోడమీదున్న గడియారం కేసి చూస్తూనే లేచాడు శరత్‌బాబు. గబగబా బట్టలు మార్చుకుని కిందకు దిగాడు. తన వాహనం చెంతకు చేరుతూనే ద్వారం తాళం తీయమంటూ భవనం కాపలాదారు అదవానీని కేకేశాడు. అదవానీ తన గదిలో నుంచి పరిగెత్తుకుంటూ వచ్చాడు.

"నమస్తే, శరత్ భాయ్" గుత్తిలో తాళం వెదుక్కుంటూ చెప్పాడు అదవానీ. అదవానీది రాజస్థాన్. తండ్రి హయాంలోనే ఆయన కుటుంబం పని వెదుక్కుంటూ హైదరాబాదుకు చేరుకుంది. అదవానీ ఇక్కడే పుట్టాడు. ఇక్కడే పెరిగాడు. ఇంట్లో హిందీ ఉపయోగించినా బయటి స్నేహాల కారణంగా తెలుగు మాట్లాడటం బాగానే అలవాటయింది.

"పగలూ, రాత్రి పని చేస్తే ఆరోగ్యం పాడవుద్ది. జర జాగ్రత్తగా ఉండుండ్రి భాయ్" బిడ్డకు తండ్రి చెప్పినట్లుగా హెచ్చరించాడు అదవానీ తలుపుల్ని బార్లా తెరుస్తూ.

వాహనం బయలుదేరగానే వినయంగా వంగి మళ్లీ నమస్కరించాడు. అలా ఏ సమయానబడితే ఆ సమయాన శరత్‌బాబు వెళ్తుండటం అదవానీకి అనుభవమే. రెండేళ్ల క్రితం ఎంటెక్ పూర్తిచేసుకున్న వెంటనే లయ కంప్యూటర్స్‌లో ఆరెంకల జీతంతో ఉద్యోగంలో చేరాడు శరత్‌బాబు. తాను బాగా ఇష్టపడే గ్రామీణ వాతావరణం పూర్తిగా లేకపోయినా, నగరం వెలుపల ప్రశాంతత పుష్కలంగా ఉన్న చైతన్యపురిలో ఇల్లు కొనుక్కుని ఉంటున్నాడు. ఇల్లు కట్టిచూడు, పెళ్లిచేసి చూడని పెద్దలు ఏనాటి నుంచి భయపెడుతున్నారోగానీ శరత్‌బాబు ఇల్లు చూసుకున్నాడు. అయితే పెళ్లి చేయాలన్న అతని తల్లిదండ్రుల కోరిక రెండేళ్లగా నెరవేరటం లేదు. ఉద్యోగంలో చేరిన తొలి ఏడాది కొన్ని సంబంధాలు వచ్చినా శరత్‌బాబుకు నచ్చక అవేవీ మూడు ముళ్లు - ఏడడుగులదాకా రాలేదు. ఆ తర్వాత రాజీపడ్డా పిల్ల దొరకటం లేదు. పైసా కట్నం వద్దన్నా సంబంధాలు కుదరటం లేదు. బ్రహ్మచారి ముదిరి పాకాన పడుతుంటే తల్లిదండ్రుల్లో దిగులు అంతకంతకూ పెరుగుతోంది. ఆనాటి బాధలరీత్యా మనసా, వాచా, కర్మణా అమ్మాయిలు పుట్టకూడదనుకున్న నిన్నటితరం దంపతుల ఆలోచనలు, చేష్టలు ఈనాడు శరత్‌బాబులాంటి బ్రహ్మచారులపాలిట శాపమయికూర్చుంది. పిండికొద్దీ రొట్టె అన్నట్లుగా కర్మ కొద్దీ ఖర్మ మరి. బంజారాహిల్స్ నుంచి జూబ్లీహిల్స్ 12వ వీధిలోకి శరత్‌బాబు వాహనం మలుపు తిరిగింది. తనకు కావాల్సిన చిరునామా వెదుక్కనే పనిలో వాహన వేగం తగ్గించాడు. అతని మదిలో ఆలోచనల సుడులు తిరుగుతున్నాయి. 'ఎపుడోకపుడు...ఎవరో ఒకరు వేయరా ముందుగా అడుగు అటో ఇటో ఎటోవైపు" అతనికిష్టమయిన అంకురం సినిమా పాట వింటూ దోవ వెదుక్కుంటూ వాహనాన్ని నడుపుతున్నాడు. "ఉరిశిక్ష పడినా సరే, అనుకున్నది అనుకున్నట్లుగా పూర్తి చేయాల్సిందే. భ్రాష్టులకు గుణపాఠం నేర్పాల్సిందే." ఎడమచేతి వేళ్లను గుప్పిటపట్టి దృఢంగా అనుకున్నాడు మనస్సులోనే. వాహనం జూబ్లీహిల్స్ పోలీసుస్టేషను దాటింది. అక్కడ మరో వీధిలోకి వాహనాన్ని మలుపు తిప్పుతూనే అతని కళ్లు దేనికోసమో వెదికాయి. ఆ వీధి రెండు వైపులా చీలిపోయే దగ్గర ఎదురుగా ఉన్న భవనంపై శరత్‌బాబు దృష్టి పడింది. 'రేడియో కారం కారం ఎఫ్‌ఎం స్టేషన్' దగ్గరయేకొద్దీ ఆ భవనం రెండో అంతస్తు గోడకు వేలాడదీసి ఉన్న బోర్డు అక్షరాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. శరత్‌బాబు మనస్సు ఆ అక్షరాలను చదవగా, పటపటమని పళ్లు శబ్దించాయి. రక్తమంతా పోగుబడిందా అన్నట్లుగా ముఖం ఎర్రబారింది. ఆ భవనానికి కొంచెం దూరంగా వాహనాన్ని నిలిపేసి దిగాడు. చేతులు కొద్దిగా వణకటం ప్రారంభమయింది. అయినా మనస్సు మాత్రం చలించలేదు. రెండు పిడికిళ్లూ బిగించాడు. కళ్లు మూసుకుని నిలబడ్డాడు. 'రిలాక్స్ ... రిలాక్స్ ... రిలాక్స్' సైకియాట్రిస్ట్ పట్టాభిరాం దగ్గర నేర్చుకున్న స్వీయ హిప్నటిజంతో ఒత్తిడి నుంచి క్షణాల్లోనే బయటపడ్డాడు. అక్కడ నుంచి ముందుకు కదిలాడు. కుర్చీలోనే కునికిపాట్లు పడుతోన్న కాపలాదారు శరత్‌బాబు రాకను చూడలేదు. దీంతో కారంకారం ఎఫ్‌ఎం స్టేషను లోపలికి పోవటం సులభమయింది. వరుసగా ఉన్న గదుల ద్వారాల పక్కన రాసిన పేర్లు చదువుకుంటూ ముందుకెళ్తుండగా, అతనికి కావలసిన గది దొరికింది. 'రెస్ట్ రూం' మరొక్కసారి చదివాడు. అతను వెదికేది ఆ గది కోసమే. పని ముగిసినా రాత్రివేళ ఇళ్లకు వెళ్లలేని జాకీలు, ఉదయాన్నే పనిలోకి దిగాల్సిన వారూ అందులో విశ్రాంతి తీసుకుంటారని శరత్‌బాబు ముందే తెలుసుకున్నాడు. నెమ్మదిగా తలుపు తోసుకుని లోపలకు అడుగుపెట్టాడు. ఉదయాన్నే పనిలోకి దిగాల్సిన జాకీ కిసీజా నిద్ర రాకపోవటంతో ఏదో పుస్తకం చదువుకుంటోంది. తలుపు తీసిన చప్పుడికి తలెత్తి చూసిందామె. "ఎవరు కావాలి" ప్రశ్నించింది. "ఎవరో ఒకరు, నువ్వు దొరికావుగా చాలు" కరుకుగా సమాధానమిచ్చాడు శరత్‌బాబు. శరత్‌బాబు సమాధానంతోపాటు ముఖంలోనూ తేడా గమనించిన కిసీజాకు ఒకింత భయమేసింది. కుర్చీలో నుంచి తటాల్న లేచింది. అతని తీరుచూసి ఆమె అణువణువూ వణకటం ప్రారంభమయింది. అయినా ధైర్యం తెచ్చుకుని "హూ ఆర్ యూ,...హూ ఆర్ యూ" గద్గద స్వరంతో ప్రశ్నించింది. అయినా శరత్‌బాబు మారుమాటాడకుండా మీదకు వస్తుండటంతో కిసీజా లేస్తూనే

కుర్చీని పక్కకు నెట్టేసింది. అంతేవేగంగా వెనక్కు జరిగి గోడకు అతుక్కుపోయింది. అదే సమయంలో తన చొక్కా పైకెత్తి జీన్సు పంట్లాములో దోపి ఉన్న పిస్తోలును బయటకు తీశాడు. ఆమెకు గురిపెట్టాడు. కిసీజాకు ఏమి జరుగుతుందో అర్థమే కావటం లేదు. అరుద్దామంటే నోరు పెగలటం లేదు. నోరు క్షణంలో పిడచకట్టుకు పోయింది. కనీసం తన జోలికి రావద్దని బతిమలాడుదామన్నా పెదాలు విప్పారటం లేదు. పారిపోయేందుకు ముందుకు గెంతబోతుండగానే, శబ్దనివారిణి ఉన్న పిస్తోలు పేలటం ప్రారంభమయింది.వెంటవెంటనే బుల్లెట్లు ఆమె శరీరంలోకి దూసుకుపోయి మాటాపలుకు లేకుండా కిందకు వాలిపోయింది. ఆమె శరీరం నుంచి స్రవిస్తోన్న రక్తం తెల్లటి గ్రానైటు రాయిని ఎర్రబరుస్తోంది. శరత్‌బాబు ముఖం విప్పారింది. మనసారా నవ్వుకున్నాడు. ముందే రాసి తెచ్చిన ఓ లేఖను జేబునుంచి తీసి నిర్లక్ష్యంగా మేజాబల్ల మీదకు విసిరాడు. అది గాలికి ఎగిరిపోకుండా బరువు పెట్టాడు. ఇక తనపని అయిపోయిందన్నట్లుగా వెనుదిరిగాడు. ఇంత జరిగినా కాపాలాదారు మేల్కోకపోవటంతో లోపలకు వెళ్లినంత సులభంగానే బయటకు వచ్చాడు శరత్‌బాబు. రోజూ పదమూడు పద్నాలుగు గంటలు పనిచేసే కాపాలాదార్లు ఏ మాత్రం అవకాశం చిక్కినా కునకటం కద్దు. అదే అవకాశంగా హత్యచేసి కూడా శరత్‌బాబు పట్టుబడకుండానే బయటపడ్డాడు. ఏ మాత్రం తొట్రుపాటు లేకుండా వాహనాన్ని ముందుకు దూకించాడు. అక్కడే వెనక్కు తిప్పుకుని జూబ్లీహిల్స్ పోలీసుస్టేషను వైపు పోనిచ్చాడు.

"సార్" బల్లపై కాళ్లుపెట్టి నిద్రపోతోన్న ఎస్ఐని పిలిచాడు శరత్‌బాబు. అలికిడి విని కునికిపాట్లు పడుతోన్న కానిస్టేబులు మేలుకుని హడావుడి పడ్డాడు. శరత్‌బాబు చెంతకు వస్తూనే "ఎవరు నువ్వు? ఏం కావాలి?" ప్రశ్నలు సంధించాడు గబగబా.

"ఎస్ఐ గారిని లేపండి, చెబుతాను" సున్నితంగా చెప్పాడు శరత్‌బాబు.

"అవసరమయితే లేపుతాగానీ, నీ పనేందో ముందు నాకు చెప్పవయ్యా." విసుక్కున్నాడు కానిస్టేబులు.

"నేను ఖూనీ చేశాను" శరత్‌బాబు నెమ్మదిగా చెబుతూ జేబులో నుంచి పిస్తోలును తీసి టేబుల్ మీద పెట్టాడు. కానిస్టేబులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. అంతలోనే తేరుకుని.... "ఏంటీ? ఖూనీ చేశావా? ఎవర్ని? ఎక్కడ? వెంటవెంటనే ప్రశ్నించాడు. "ఎస్ఐని లేపు, ఆయనతోనే చెబుతాను" శరత్‌బాబు కరుకుగా సమాధానం చెప్పటంతో చేసేదిలేక ఆయనను నెమ్మదిగా తట్టిలేపాడు కానిస్టేబులు. ఎస్ఐకు ఎంతకూ ఆవలింతలు ఆగలేదు. అది గమనించిన కానిస్టేబుల్ బిస్లరీ మినరల్ వాటరు బాటిల్ తెచ్చి ఎస్ఐకి అందించాడు. ఎస్ఐ దాహం తీర్చుకుని, మొహం కడుక్కున్నాడు. ఏమిటన్నట్లుగా శరత్‌బాబు ముఖంలోకి చూశాడు. "కారం కారం ఎఫ్ఎం రేడియో జాకీని చంపేశాను సార్....." శరత్‌బాబు చెప్పటం ప్రారంభించాడు.

అది ప్రత్యేక న్యాయస్థానం. కారం-కారం ఎఫ్ఎం రేడియో జాకీ కిసీజా హత్య సంఘటన నేపథ్యం ప్రత్యేకమయినదని భావించిన హైకోర్టు ప్రత్యేక విచారణకు ఆదేశించింది. వారం క్రితమే విచారణ పూర్తయింది. కిసీజాను తాను హత్య చేసినట్లు అంగీకరించి, వాదనకు దిగాలని శరత్‌బాబు ముందే నిర్ణయించుకున్నందున న్యాయస్థానం పని సులువయింది. న్యాయవాదిని పెట్టుకోకుండా న్యాయస్థానానికి చెప్పాల్సిందేదో తనే సూటిగా చెప్పాడు. కిసీజా మరణానికి కారణమయిన బులెట్లు కూడా అతని పిస్తోలువేనన్న నివేదిక అంతకు ముందే న్యాయమూర్తికి చేరింది. సాయంత్రం నాలుగు గంటలవుతుండగా ప్రత్యేక న్యాయస్థానం సమావేశం ప్రారంభమయింది. రెండు మూడు వందల పేజీలున్నట్లుగా కన్పిస్తోన్న ఓ లావుపాటి పుస్తకాన్ని తీసి న్యాయమూర్తి చదవటం ప్రారంభించారు. "....... నిందితుడు శరత్‌బాబు ఆరోపించినట్లుగా తెలుగు భాషను ఎఫ్ఎం రేడియో జాకీలు ఖూనీ చేస్తున్న మాట వాస్తవమేనని ఈ న్యాయస్థానంతోపాటు ప్రత్యేకంగా నేను కూడా అంగీకరిస్తున్నాను. వాళ్లు తెలుగు భాషను నిలువెత్తున హత్య చేస్తున్న మాట కూడా నిజమే. మాతృభాషలో చదివే విద్యార్థుల సంఖ్య 30 శాతం లోపుకు పడిపోయినందున తెలుగు త్వరలోనే మృతభాష జాబితాలో చేరనుందని ఐక్యరాజ్యసమితి కూడా హెచ్చరించిన మాట ఈ సందర్భంగా గుర్తుచేసుకోక తప్పదు....... తెలుగు భాషలో ప్రసారాలు చేస్తామని అనుమతులు తీసుకున్న ఎఫ్ఎం రేడియో సంస్థల యాజమాన్యాలే దీనిలో అసలయిన నేరస్థులు. ఏ భాషో తెలిసే వీలే లేకుండా మాట్లాడే వాళ్లనే జాకీలుగా నియమించటమే వాళ్ల తొలి నేరం. ఒకటి రెండు తెలుగు పదాలకు సొంత యాసతో పలికే ఆంగ్లం, మరికొంత ఉరుదు, ఇంకొంత హిందీ, కొందరయితే ఇంకేవేవో మరికొన్ని భాషలనూ కలగలిపి మాట్లాడే జాకీల తీరు మాతృభాషాభిమానులకు నిజంగానే పిచ్చెక్కిస్తుందంటే మరో వాదానికి తావులేదనే నేనే భావిస్తున్నాను. భాషా దినోత్సవం సందర్భంగా ఏవేవో హామీలు గుప్పించటం తప్ప నానాటికీ నామరూపాలు లేకుండా పోతోన్న తెలుగు భాషనూ, సంస్కృతినీ, సంప్రదాయాలనూ రక్షించుకునేందుకు ప్రభుత్వంగానీ, అధికారులుగానీ, చివరకు తెలుగు భాషా సంఘం కూడా పట్టించుకోకపోవటం క్షంతవ్యంకాని నేరం....... అన్నట్లు ఈ కేసుతో ప్రత్యక్షంగా సంబంధం లేదుగానీ, ఈ మధ్య అనుకోకుండా నేను విన్న ఎఫ్ఎం రేడియో జాకీల భాషని ఈ సందర్భంగా గుర్తుచేయాలనుకుంటున్నాను. 'హైలో, హెవ్వార్యూ, మిస్ జోతిక్క....మొదట మగ గొంతుక ప్రశ్నించింది. హెూయ్, ఆం ఫై షణీక్, మన ప్రోగ్రాం కోసం గైస్ అండ్ గాల్స్ తెగతెగ ఎదురుచూస్తున్నామంటూ సెల్స్ బరాబర్ మోగిపోతూనే ఉన్నాయ్. ఆ.... గైస్ అండ్ గాల్స్, వెలకం ఫ్రం జోతిక్క, అండ్ షణీక్ అలా సాగింది వాళ్లిద్దరి సంభాషణ. అది ఏ భాషో నాకు అర్థం కాక మా పిల్లల్ని అడిగాను. మా అబ్బాయి, అమ్మాయి తెగ ఆశ్చర్యపోతూ, 'అదేంటి తాతయ్యా, మీరు తెలుగు భాషకు వీరాభిమానులు, మీకే అర్థం కాలేదా' అంటూ ఎదురు ప్రశ్నించారు. నాకు మతి పోయినంత పనయిందంటే నమ్మండి. కనీసం పదవీ విరమణ తర్వాతయినా తెలుగు భాషను బతికించటానికి ఏదో ఒకటి చేయాలని నేను అప్పుడే నిర్ణయించుకున్నాను. అయితే భాషను ఖూనీ చేసినవారిని ఖూనీ చేస్తే ఆశయం నెరవేరుతుందని ఒక న్యాయమూర్తిగానే కాదు, తెలుగువాడిగా, మాతృభాషాభిమానిగా కూడా నేను నమ్మను. ఒకవేళ సాధ్యమవుతుందనుకున్నా రాజ్యాంగం అంగీకరించదు. సమాజమూ ఒప్పుకోదు. అందువలన సమాజ హితం కోరి నేరం చేసినా, చట్టం ప్రకారం శరత్‌బాబును శిక్షించకుండా వదిలేయలేము. నిందితుడు శరత్‌బాబుకు ఈ న్యాయస్థానం మరణ శిక్ష విధిస్తున్నది. ఒక తెలుగు భాషాభిమానిగా ఈ తీర్పును వెలువరించటం బాధగా ఉంది. అయినా ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చక తప్పదు. దీనికి సంబంధించి కర్మాగార విభాగాధిపతులు తదుపరి చర్యలు తీసుకోవాలని ఇందుమూలంగా వారిని ఆదేశిస్తున్నాను" అంటూ న్యాయమూర్తి తన సుదీర్ఘ తీర్పు ప్రసంగాన్ని ముగించారు. అప్పటిదాకా నవ్వులు చిందిస్తూ బోనులో నిలబడున్న శరత్‌బాబు 'తెలుగు భాష .... జిందాబాద్, తెలుగును ఖూనీ చేసిన వారిని ఖూనీ చేయటమే నా మార్గం' అంటూ నినాదాలు చేయటం ప్రారంభించటంతో పోలీసులు అతని చుట్టుముట్టారు. లాఠీలు ఝుళిపించారు. పోలీసులతో పెనుగులాడుతూ దభీమని కిందపడ్డాడు శరత్‌బాబు.

***

శరత్‌బాబుకు మెలకువ వచ్చింది. మొదట తాను ఎక్కడుందీ అర్థం కాలేదు. న్యాయస్థానంలో ఉండాల్సిన తాను ఇంట్లో ఎలా ఉన్నాడా? అని అయోమయంలో పడ్డాడు. రెండు, మూడు నిమిషాల తర్వాతగానీ తాను ఇప్పటిదాకా కలగన్నానన్న విషయం అతనికి అర్థం కాలేదు. తెలుగు కథ నూరేళ్ల వేడుకల కార్యక్రమానికి ఆ రోజు సాయంత్రం హాజరయిన వీర మాతృభాషాభిమాని శరత్‌బాబు, అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శన నుంచి తెలుగు భాషకు సంబంధించిన పుస్తకాలను కొనుక్కొని తెచ్చుకున్నాడు. వస్తూనే మంచంపై వాలిపోయి వాటి పని పట్టటం ప్రారంభించాడు. మాట్లాడే భాషే రాత భాష కావాలని జీవితాంతం పోరాడిన గిడుగు జీవిత చరిత్ర పుస్తకం చదివేశాడు. ఆనాటి దినపత్రికలో కర్లపాలెం హనుమంతరావు రాసిన 'తెలుగు తక్కువతనం' వ్యాసం జిరాక్స్ ప్రతుల్ని ఎవరో భాషాభిమాని ఒకరు పంచగా దాన్నీ తెచ్చుకున్నాడు. దాన్ని చదువుతూనే నిద్రలోకి జారిపోయాడు. తెలుగు భాషను ఖూనీ చేస్తోన్న తెలుగు ఎఫ్ఎం రేడియో జాకీలపై ఎన్నాళ్లుగానో పెంచుకున్న కోపాన్ని తీర్చుకునేందుకు వారిలో ఒకరిని ఖూనీచేసినట్లు కలగంటూ కిందపడ్డాడు. ఆలోచనలు జిగిబిగితో ఆరోజిక నిద్రాదేవి అతనిని కరుణించలేదు మళ్లీ. కలను మళ్లీ మళ్లీ గుర్తుచేసుకుంటూ ఎప్పుడో వేకువ వేళ నిద్రాదేవి ఒడిలోకి జారిపోయాడు. తూర్పుదిక్కున అరుణకిరణాలు పొడజూపిన వేళకల్లా లేచి బయటికొచ్చాడు. ఉదయాగమన సుందర దృశ్యం అతని కళ్లబడింది.

★

వికాసం

పోలిక ఏల!

"ఏం పిల్లో ఏంటో! చదువు మీద ధ్యాసే వుండదు. ఎంత సేపున్నా...ఆటలు, పాటలు. అక్కను చూసైనా నేర్చుకునేది లేదు. అది ఎంత బుద్ధిగా చదువుకుంటుంది. అన్ని సబ్జెక్టుల్లోనూ క్లాసు ఫస్టు వస్తుంది బంగారుతల్లి. దాన్ని చూస్తే ఎంత సంతోషంగా వుంటుందో ..నిన్ను చూస్తే అంత బాధ... అన్నిట్లోను గుండు సున్నాలే. ఎంత చెప్పినా మొద్దు రాచ్చిప్పకు అర్థమైతేగదా..."

★★★

"ఏరా బాబీ! ఆ బురద చెప్పులేసుకుని సరాసరి ఇంట్లోకి వచ్చేశావా? నీతోపాటు వచ్చిన నానీని చూడు. నీకన్నా చిన్నవాడైనా చెప్పులు వరండాలో వదిలిపెట్టి వచ్చాడు. కాస్త వాడిని చూసైనా నేర్చుకోరా సన్నాసీ. ఇప్పుడు ఇదంతా తడి బట్టేసి తుడిచి చావాలి. ఖర్మ..ఖర్మ..."

ఆ మాటలకు గీత, బాబీ.. మనసులు నొచ్చుకున్నాయి. తమను ఎప్పుడూ తోబుట్టువులతో పోల్చడం వారికి అస్సలు నచ్చలా. "అలా ఎందుకు చెప్పాలంట. వాళ్లతో పోల్చకుండా ఆ చెప్పేదేదో మాకే చెప్పొచ్చుకదా" అనుకున్నారు మనసులో. ఆ క్షణంలో గీతకు అక్క శృతి మీద, బాబీకి తమ్ముడు నానీ మీద బోలెడంత కోపం వచ్చేసింది. "అసలు వాళ్లు తమ తోబుట్టువులుగా పుట్టకుండా వుంటే ఎంత బావుండేదో కదా. వాళ్ల మూలంగా రోజూ తిట్లు తినే బాధ వుండేదికాదు" అనేసుకున్నారు మనసులో.

వారలా భావించడం సహజమే. ఎందుకంటే తమను తోబుట్టువులతో పోల్చడం సాధారణంగా పిల్లలెవరికీ ఇష్టముండదు. అదీ తమను తక్కువ చేసి చూసే విషయంలో అస్సలు నచ్చదు. శృతి, గీత అక్కచెల్లెళ్లు. శృతి బాగా చదువుతుంది. గీత చక్కగా పాడుతుంది. అందంగా బొమ్మలేస్తుంది. ఎవరి ప్రతిభ వారిది. ఇద్దరూ చెరో విషయంలో ప్రతిభావంతులు. యాపిల్ పండు, మామిడిపండులో ఏది చెడ్డది? ఏది మంచిదంటే ఏం చెప్తాం? నిజానికి రెండూ మంచివే. దేనిలో వుండే సుగుణాలు దానిలో వుంటాయి. అంతేగానీ యాపిల్ కంటే మామిడి పండు మంచిది. మామిడి కంటే యాపిల్ మంచిది అని తేల్చి చెప్పలేం కదా. అలాగే గీత, శృతిలో కూడా ఎవరిలో వుండే ప్రతిభ, సుగుణాలు వారిలో వున్నాయి. ఒక దాన్ని చిన్నది చేసి చూడడం, చెప్పడం మంచిదికాదు. దీనివల్ల చిన్నారుల లేత మనసుల్లో లేని పోని వైరం మొలకెత్తుతుంది. అది వారితోపాటే పెరిగి పెద్దదౌతుంది. లేనిపోని అయిష్టత, ద్వేషం పెరిగే అవకాశం వుంది. అందుకే ఈ విధంగా తోబుట్టువులతో పోల్చి చిన్నబుచ్చడం మంచిదికాదు.

మరి వారికి మంచి చెడ్డ ఎలా తెలుస్తుందంటే... దానికి కొన్ని మార్గాలున్నాయి.

ఎలా చెప్పాలి? ఎలా చెప్పకూడదు?

తోబుట్టువులతో పోల్చకుండా వారికి చెప్పదలచుకున్న విషయాన్ని సూటిగా వారికే చెప్పాలి.

"నీగది ఇంత చెత్తబుట్టలా వుందేంటి. అదే అన్నయ్య గదిచూడు. నీట్‌గా వుంది. అలా వుండాలి. ఎక్కడ పెట్టాల్సిన వస్తువులు అక్కడ వుంచాలి. ఇలా గలీజుగానా?" అనే బదులు...

"అయ్యో చిన్నూ! అన్ని వస్తువులు ఇలా పడేసుకున్నావేంట్రా. అసలు మా చిన్నూ గది ఇలాగా వుండాల్సింది? అద్దంలా మెరిసిపోవాలి. ముందు నీకు ఇష్టమైన ఆట వస్తువులన్నీ లోపల దాచుకోవాలి. పెన్నులు, పెన్సిళ్లు, రంగులు బాక్సుల్లో సర్దుకోవాలి. కథల పుస్తకాలు చక్కగా అరలో పెట్టాలి. ఇంకా... చెప్పులు స్టాండ్‌లో పెట్టాలి. సాక్సులు బాక్సులో పెట్టాలి. ఇవన్నీ చేసేశావనుకో. నీ గదంత శుభ్రంగా ఇంకెవరిది వుంటుంది చెప్పు..." అంటే వాడి మొహం చిచ్చుబుడ్డిలా వెలిగిపోతుంది. సంతోషంగా అలా సర్దుకోడానికి సిద్ధమౌతాడు.

"వీడు ఎప్పుడూ లేటుగానే రెడీ అవుతాడు. పెద్దోడు అర్ధగంట ముందు రెడీ అయితే వీడు అర్ధగంట ఆలస్యంగా రెడీ అవుతాడు. లేజీ ఫెలో... లేజీ ఫెలో" అనే కంటే...

"నాన్నా! స్కూలుకు టైమ్‌కి వెళ్లావనుకో. టీచర్ వచ్చేసరికి ప్రశాంతంగా క్లాసులో కూర్చోవచ్చు. టెన్షన్ వుండదు. టీచర్ చెప్పేది చక్కగా బుర్రకెక్కుతుంది. అదే లేటుగా వెళ్లావనుకో. హడావిడిగా పరుగెత్తుకుంటూ పోవాలి. పైగా లేటుగా వచ్చినందుకు టీచర్ కోప్పడతారు. నీకు బాధగా వుంటుంది. ఇంకా...క్లాసు బయట నిలబడాలి. ఆబ్సెంట్ వేస్తారు. ఈ ప్రభావం తర్వాతి పీరియడ్‌లోనూ వుంటుంది. ఇవన్నీ అవసరమా. అందుకే మా బంగారం రేపటి నుంచి త్వరగా రెడీ అయి స్కూలుకెళతాడంట" అని చూడండి. ఆ చిన్నారిలో ఎంత మార్పు వస్తుందో!

"ఎందుకే రాక్షసిలా అలా గొంతు పెంచి పెద్దగా అరుస్తావ్? పండుగాడు చూడు ఎప్పుడైనా అలా అరుస్తాడేమో. నీకిష్టం లేకపోతే లేదని చెప్పు. అంతేకానీ ... ఇలా అరవొద్దని ఎన్ని సార్లు చెప్పాను?" అని పాప కంటే పెద్దగా అరిచి చెప్పారనుకోండి...ఫలితమేముంటుంది?

అప్పుడే ప్రశాంతంగా పాప చేతిని మీ చేతిలోకి తీసుకొని "చూడు తల్లీ! అలా అరిస్తేనే నువ్వు కోపంగా వున్నావని, నీకు ఆ పని చేయడం ఇష్టం లేదని మాకు అర్థమౌతుందనుకుంటున్నావా? లేదురా. మామూలుగానే నీకిష్టం లేని విషయాన్ని స్పష్టంగా, వివరంగా చెప్పొచ్చు. అది నాకు అర్థమౌతుంది. సరేనా" అని చూడండి. పాపకు తేడా తెలుస్తుంది.

ఇవే కాదు. ఏ విషయమైనా ఇంతే. మీరు ఏదైతే ఫీలవుతారో, ఏదైతే కావాలనుకుంటారో, ఏదైతే అవసరమనుకుంటారో దాన్ని పోలిక లేకుండా చెప్పండి. అప్పుడు తోబుట్టువుల మధ్య బంధుత్వంతోపాటు స్నేహ బంధం బలపడుతుంది. స్నేహ కుసుమాలు విరుస్తాయి. శత్రుత్వమనే మొగ్గలు తొడగవు.

-అంజన



నవ్వుల్ - పువ్వుల్

రెండవ స్వీటు

కమల్: ఈ స్వీట్లు ఖరీదెంత?

షాపువాడు: ఒక్కోటి ఐదు రూపాయలు. రెండు కొంటే 7 రూపాయలు. అంటే రెండోది రెండు రూపాయలకే వస్తోందన్నమాట.

కమల్: సరే. అయితే ఈ 2 రూపాయలు తీసుకొని నాకు ఆ రెండవ స్వీట్ ఇవ్వు.

విషం-నాలుక

పిల్ల పాము: అమ్మా! మనము విషజీవులమా?

తల్లి పాము: అవున్రా తల్లీ! ఎందుకలా అడిగావు?

పిల్లపాము: నేను ఇప్పుడే పొరపాటున నాలుక కొరుక్కున్నాలే. అందుకని.

ఒక్కటి తప్ప



కస్టమర్: ఈ రేడియోలో ఎన్ని స్టేషన్లు వస్తాయి?

షాపతను: దాదాపు అన్నీ వస్తాయండి. ఒక్కటి తప్ప.

కస్టమర్: ఆ ఒక్కటి ఏది?

షాపతను: పోలీస్ స్టేషనండి.

ఆక్సిజన్

టీచర్: శ్వాస పీల్చుకోవడానికి మనకు ఆక్సిజన్ అవసరం. ఈ విషయాన్ని 1773వ సంవత్సరంలో కనుగొన్నారు.

విక్కీ: అయ్య బాబోయ్. దానికి ముందు జనాలు దేన్ని పీల్చుకున్నారు మరి?

పళ్ల డాక్టరు

టీచర్: మోహన్! నువ్వు పెద్దయ్యాక ఏం కావాలనుకుంటున్నావు?

మోహన్: పళ్ల డాక్టరు కావాలనుకుంటున్నానండీ.

టీచర్: డెంటిస్టే ఎందుకు కావాలనుకుంటున్నావు? ఇంకా చాలా వున్నాయి కదా.

మోహన్: టీచర్! అందరికీ ఒక ముక్కు, రెండు కళ్లు, ఒక గుండె, కాలేయం, రెండు మూత్రపిండాలు వుంటాయి. కానీ పళ్లో 32 వుంటాయి. అంటే వాళ్లు నా దగ్గరకు తరచూ రావాల్సి వుంటుందిగా. అందుకని!

పాలు-నీళ్లు

మహిళ: ఇవాళ పాలల్లో మరీ ఇన్ని నీళ్లు కలిశాయేంటి?

పాలవాడు: రాత్రి గేదెను బయట కట్టేశానమ్మా. వాన బాగా పడడంతో తడిసిపోయి నీళ్ల పాలిచ్చింది.

ఎన్ని రాశావ్?

తండ్రి: ఇవాళ పరీక్షలో ఎన్ని ప్రశ్నలిచ్చారు?

కొడుకు: పది నాన్నా.

తండ్రి: వాటిలో ఎన్ని రాశావు?

కొడుకు: మొదటి ఆరు. చివరి నాలుగు.

ఉభయచరాలు

టీచర్: హరీష్! నేల మీద, నీటిలోనూ జీవించగలిగిన రెండు జీవుల పేర్లు చెప్పు?

హరీష్: కప్పలు, నావికులు.

తెల్ల వెంట్రుక

హమీద్: రాజూ వాళ్ల అమ్మమ్మకు 79 ఏళ్లు. కానీ ఒక్క తెల్ల వెంట్రుక కూడా లేదు తెల్సా.

హర్ష: అదెలా సాధ్యం?

హమీద్: ఎందుకంటే ఆమెకు బట్టనెత్తి కనుక.

3 తొట్టెలు

రామారావ్: ఏంట్రా సుబ్బారావ్! నీ బాత్‌రూమ్‌లో 3 స్నానపు తొట్టెలున్నాయి?

సుబ్బారావ్: అదా! ఒక దాంట్లో వేణ్ణీళ్లు నింపుతాను. నాకు వేణ్ణీళ్లతో స్నానం చేయాలనిపించినప్పుడు అందులోకి దూకుతాను. రెండవ దాంట్లో చన్నీళ్లు నింపుతాను. చన్నీళ్లతో స్నానం చేయాలనిపించినప్పుడు అందులోకి దూకుతాను.

రామారావ్: మరి మూడోది ఏం చేస్తావ్?

సుబ్బారావ్: అది ఎప్పుడూ ఖాళీగానే వుంటుంది. నాకు స్నానం చేయాలనిపించనప్పుడు అందులోకి దూకుతాను.

-కె.చరిత

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా:
స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

ఏది...ఎన్నిసార్లు వచ్చింది?

హాయ్ చిన్నారులూ... ఇవాళ మీ ముందుకు ఒక పజిల్ తీసుకొచ్చాం. చూశారుగా. ఇందులో 4 చిహ్నాలున్నాయి. త్రిభుజం, వృత్తం, చతురస్రం, దీర్ఘచతురస్రం. అయితే ఒక్కో గుర్తు చాలా సార్లు వచ్చింది. ఏ గుర్తు ఎన్నిచోట్ల వుందో లెక్కించి చెప్పాలన్నమాట. మరి చకచకా ఆ పని పూర్తిచేసేయండి.



నేర్చుకుందాం



ఎన్ని రూపాయలు?

చిన్నారులూ... మీకు లెక్కలు బాగా వచ్చంటకదా మాకు ఎవరో చెప్పార్లే. అందుకే ఇవాళ ఒక లెక్క తీసుకొచ్చాం. మీరు దానికి రెండు నిముషాల్లో జవాబు చెప్పాలి. ఓకేనా. మరైతే జాగ్రత్తగా చదవండి. చింతామణి అనే పెద్దమనిషికి నలుగురు కొడుకులు. అతను చనిపోయేటప్పుడు వారికి కొంత డబ్బిచ్చి మరీ చనిపోతాడు. మొదట పెద్ద కుమారుడికి డబ్బు కనిపిస్తుంది. అతను దాన్ని నాలుగు భాగాలు చేసి తన వాటా తీసుకుని వెళ్లిపోతాడు. రెండవ వాడికి ఈ విషయం తెలియక మిగతా డబ్బును నాలుగు భాగాలు చేసి, తన వాటాతోపాటు ఒక రూపాయి ఎక్కువ తీసుకుని వెళ్లిపోతాడు. మూడవ కుమారుడు కూడా అక్కడ వున్న డబ్బును నాలుగు భాగాలు చేస్తాడు. తన వాటా ప్లస్ అదనంగా రెండు రూపాయలు తీసుకుని వెళ్లిపోతాడు. నాలుగవ కుమారుడు తనకు కనిపించిన డబ్బంతా తీసుకుని వెళ్లిపోతాడు. మొత్తంమీద నలుగురు కుమారులకు సామాన వాటాలు అందుతాయి. ఇంతకీ చింతామణి తన కుమారులకు ఇచ్చిన డబ్బు ఎంత?



కవల సింహాలు

హలో...సింహం ఎప్పుడూ సింగిల్‌గానే వస్తుందనుకుంటే పొరపాటే. ఇక్కడ జంటగా వచ్చింది. ఎందుకంటే అవి రెండూ కవలలు. కాకపోతే ఆర్టిస్టు అంకుల్ తమాషా కోసం ఐదు అదనపు సింహాలను వేశాడు. అయితే ఇందులో వున్న కవల సింహం ఏదో గుర్తుపట్టి చెప్పాలి.



ఏమేం వున్నాయి?

నేస్తాలూ... ఈ బొమ్మను పరిశీలనగా చూడండి. వస్తువులు, తినుబండారాలు చాలానే వున్నాయికదా. అయితే మొత్తం ఎన్ని? ఇందులో తినేవి ఎన్ని? వస్తువులు ఎన్ని? లెక్కించి చెప్పాలి.

తప్పలేంటబ్బా?

పిడుగులూ... ఈ బొమ్మ చూడండి. ఇందులో ఆర్టిస్టు అంకుల్ కొన్ని పొరపాట్లు చేశాడు. అంటే వుండవలసిన విధంగా కాక తప్పుగా వున్నాయి కొన్ని వస్తువులు. అవేంటో కనిపెట్టి చెప్పాలి.

ఎక్కడున్నాయబ్బా...

బుజ్జాయిలూ... రాహుల్ ఓసారి అడవికెళ్లాడు. అలా ఒంటరిగా నడుస్తూ వుంటే ఆ అడవిలో అతనికి కొన్ని ఆకారాలు కన్పించాయి. అంతే భయపడిపోయాడు. ఇంతకీ అతనికి ఏమేం కనిపించాయంటే... రెండు ముసుగు మనుషులు, ఒక గద్ద, ఉడుత, నక్క, డైనోసార్, షార్క్, నారాయణ పక్షి. మీరేం చేస్తారంటే వాటిని వెతికి రంగులు అద్దండే.

చుక్కలు కలిపేద్దాం

ఈ చుక్కల్లో చిక్కిన వారెవరో చెప్పుకోండి చూద్దాం. తెలియాలంటే 1 నుంచి 57 వరకు వున్న చుక్కలను వరుసగా కలిపేయండే.



మాటల కోట - 11

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1	2	3	■	4	■	5	6	7
8			■		■	9		
10		■	■		■	■	11	
■	■	■	12		13	■	■	■
14				■	15			
■	■	■	16	17		■	■	■
18	19	■	■		■	■	20	21
22		23	■		■	24		
25			■		■	26		

అడ్డం

1. పూర్వం ఇంటి పంచల్లోనూ, వీధిలోనూ ఇవి తప్పనిసరిగా ఉండేవి ఏకవచనంలో (3)
5. ఇది భుజాన ఉంటే అతడు కచ్చితంగా రైతే (3)
8. దక్షిణాదిలో ప్రధాన నదీమతల్లి. కర్నాటక, తమిళనాడు నడుమ తగాదాలకు మూల సమస్య (3)
9. అటు నుంచి వర్తమానం, వార్త, కొత్త సంగతి (3)
10. తిరగబడిన శక్తి (2)
11. ఛండాలం తిరగబడింది (2)
12. స్త్రీల నడక, నాట్యం వాటిలా ఉండాలని కోరుకుంటారు గానీ ఇక్కడ అడ్డదిడ్డంగా నడిచాయి మరి (3)
14. తేనె అటు నుంచి ఇటు కారింది (4)
15. రక్షించువాడెవ్వడు? (4)
16. గుల్ల చెల్లాచెదరు (3)
18. పంది చేతికొచ్చినది (2)
20. ముందుది, పురాతనమైనది. కొత్తొక వింత, ఇదొక రోత అని సామెత (2)
22. రోజు, చనిపోయినవారికి చేసే కర్మ (3)
24. యుక్తి, కిటుకును అక్కడక్కడ ఏరుకోవాల్సిందే (3)
25. నీరు ఇంకిన ఎండు కొబ్బరి అస్తవ్యస్థంగా పడింది (3)
26. మరణం లేనిది (3)

నిలువు :

1. తగని సమయం (3)
2. భారమే మాట్లాడే తీరు ఎటెటో పోయింది (3)
3. లక్ష్యం (2)
4. తమిళుల్ని నిన్నటి తరం ఆంధ్రులు ఇలా పిలిచేవారు (4)
5. దాన్ని పోసినవాడు నీరు పోయడా? అని మన సామెత (2)
6. భూస్వామిగారు చెల్లాచెదురయ్యారు పాపం (3)
7. పిచ్చి కుదిరింది తలకు దీన్ని చుట్టుమన్నాట్ట వెనకటికెవడో. కింది నుంచి రోలుకు తోడు (3)
12. ఇది పశువులు ఆహారం తినే పద్ధతి. జ్ఞప్తికి తెచ్చుకోవటం (3)
13. జ్ఞప్తి లేకపోవటం (3)
17. సంతోషం, ఉత్సుకత (4)
18. పనోడు దీన్ని వేస్తే పిచ్చుకలు పడేశాయని పెద్దల నానుడి (3)
19. డప్పు (3)
20. దారితప్పిన ప్రమాదం (3)
21. భూమిలో దాచేందుకు తవ్విన గొయ్యి ఇష్టారీతిన పారిపోయింది (3)
23. నడుమ, మధ్యలో (2)
24. పార్వతి (2)

మాటలకోట - 10 జవాబు

1 ఆ	త్రే	2 య	■	3 వా	మ	4 ప	క్షం	■
రు	■	5 తి	6 ల	లు	■	ల	■	7 ప
8 ద్ర	9 వం	■	వ	■	10 ఆ	క	11 తా	యి
■	12 ద	13 బ్బ	ణం	■	కాం	■	14 క	రా
15 ధా	■	అ	■	16 శి	క్ష	■	ట్టు	■
17 త్రి	18 రా	■	19 వా	లు	■	20 మొ	■	21 ద
■	22 ట్నం	23 క	ర	వ	■	24 గ	ల	బా
25 మూ	■	26 త	సు	■	27 శ	ద	■	యిం
28 క	వ	ల	లు	■	29 క	ల	న	చు



మామిడి పళ్లు - వాతలు

శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానంలో తెనాలి రామలింగడనే కవి వుండేవాడు. ఇతను చాలా తెలివితేటలు, చాణుక్యం కలవాడు. ఒకసారి రాయలవారి రాజ్యంలో విపరీతమైన తుపాన్లు వచ్చాయి. వానాకాలం కాబట్టి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు, వంకలు ఏకమయ్యాయి. ప్రజలు చెట్టుకొకరు, పుట్టకొకరయ్యారు. కొంప, గూడు, గొడ్డు, గోదా వరదల్లో కొట్టుకుపోయి జనాలు కట్టుబట్టల్తో మిగిలారు. ఇదే సమయంలో రాయలవారి తల్లికి జబ్బు చేసి మంచం పట్టింది. ఎంతమంది వైద్యులకు చూపించినా ఫలితం లేకపోయింది. వ్యాధి ముదిరింది. ఆమె తన కుమారుడైన రాయలవారిని పిలిచి 'నాకు తియ్యని మామిడి పళ్లు తినాలని ఆశగా ఉంది. నా చివరి కోరిక తీర్చు నాయనా' అని ప్రాధేయపడింది. అది వర్షాకాలం, పైగా విపరీతమైన వరదలు. రాయలవారు ఎంత ప్రయత్నించినా, ఎన్ని ప్రాంతాలకు సేవకులను పంపించినా మామిడి పళ్లు దొరకలేదు. చివరకు రాయలవారి తల్లి చివరికోరిక తీరకుండానే మరణించింది. తన తల్లి చివరికోరిక తీర్చలేకపోయినందుకు రాయలవారు కలత చెందారు. దీనికి ప్రాయశ్చిత్తంగా ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నారు. ఆలోచన వచ్చిందే తడవుగా ఆస్థాన పండితుల్ని పిలిపించారు. 'మా తల్లిగారి ఆఖరి కోర్కెను తీర్చలేకపోయాను. దీనికి ప్రాయశ్చిత్తంగా ఏం చేస్తే బావుంటుందో ఆలోచించి చెప్పండి. మీకు రెండు రోజులు గడువు ఇస్తున్నాను' అని ఆజ్ఞాపించారు. రాయలవారి ఆస్థానంలోని పండితులు ఈ సందర్భాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని అనుకున్నారు. చక్రవర్తికి ఇచ్చే సలహా తమకు ప్రయోజనకారిగా ఉండాలని అనుకున్నారు. ఇందుకనుగుణంగా రాత్రికి రాత్రి సమావేశమై ఒక ఉపాయం ఆలోచించారు. ఆ మరుసటిరోజు రాయలవారి ఆస్థానానికి వెళ్లి 'మీ తల్లిగారు మామిడిపళ్లు తినాలనే కోరికతో మరణించారు కాబట్టి... ఆస్థాన పండితులందరికీ ఎవరెన్ని కోరుకుంటే అన్ని బంగారు మామిడిపళ్లను ఇచ్చి సత్కరించినట్లైతే ప్రాయశ్చిత్తం పూర్తవుతుంది' అంటూ రాయలవారికి వివరించారు. పండితుల సూచన మేరకు వారికి బంగారు మామిడిపళ్లు ఇచ్చి సత్కరించాలని రాయలవారు నిర్ణయించారు. వచ్చే పౌర్ణమి రోజే మీ అందర్నీ బంగారు మామిడి పళ్లతో సత్కరిస్తానని సెలవిచ్చారు. ఈ విషయం ఆనోటా, ఈనోటాపడి చివరికి రామలింగడికి తెలిసింది. దుర్బుద్ధితో రాయలవారిని మోసం చేసి లబ్ది పొందాలని చూస్తున్న పండితులకు తగిన శాస్తి చేయాలని, తద్వారా రాయలవారికి కనువిప్పు కలిగించాలని రామలింగడు భావించాడు. దీనికి ఒక ఉపాయం ఆలోచించాడు.

పౌర్ణమి రానే వచ్చింది. పండితుల సత్కారానికి అంతా సిద్ధమైంది. సత్కారం పొందేందుకుగాను ఆస్థానానికి చేరుకుంటున్న పండితులకు అక్కడో విచిత్రమైన సంఘటన కనిపించింది. రామలింగడు ఆస్థాన ప్రధాన ద్వారం దగ్గర పెద్ద కొలిమి ఏర్పాటు చేసి అందులో ఇనుపచువ్వలను కాలుస్తూ కనిపించాడు. ప్రధాన ద్వారం దగ్గరికొచ్చిన పండితులు ఎందుకు ఇలా చేస్తున్నావంటూ ప్రశ్నించారు. దానికి రామలింగడు తాపీగా 'రాయలవారి తల్లిగారు మామిడి పళ్లు కావాలనే ఆఖరి కోరిక తీరకుండానే చనిపోయింది. అందుకు మీకు రాయలవారు బంగారు మామిడిపళ్లతో సన్మానం చేస్తున్నారు. మా తల్లిగారు కీళ్లరోగంతో బాధపడుతుండేవారు. ఆమెకు ఒంటినిండా వాతలు పెట్టిస్తే రోగం తగ్గుతుందని వైద్యులు చెప్పారు. మా అమ్మ వాతలు పెట్టించమని నన్ను ఎంతగానో ప్రాధేయపడింది. వాతలు పెడితే నొప్పులు లేస్తాయని, అది చూసి భరించలేనని చెప్పి నేను ఆమె కోరికను తిరస్కరించాను. చివరకు వ్యాధి ముదిరి ఆమె మరణించింది. మా తల్లిగారి చివరి కోర్కె తీర్చలేదనే బాధ నన్ను ఎంతోకాలంగా వెంటాడుతోంది. రాయలవారికి మీరిచ్చిన సూచనతో నా బాధ తీరింది. మామిడిపళ్ల సత్కారంతో రాయలవారికి ప్రాయశ్చిత్తమైనట్లే, సకల శాస్త్రాల్లో పండితులైన మీకు వాతలు పెట్టటం ద్వారా నాకు ప్రాయశ్చిత్తమవుతుంది. అలాగే మా తల్లిగారి చివరి కోర్కెను తీర్చినవాణ్ణి అవుతాను. ఈ విషయం రాయలవారికి కూడా చెప్పాను. ఆయన కూడా దీనికి అంగీకరించారు. నా దగ్గర ఎవరెన్ని వాతలు పెట్టించుకుంటే వారికి రాయలవారు అన్ని బంగారు మామిడిపళ్లిచ్చి సత్కరిస్తారు' అని సమాధానమిచ్చాడు. ఇది విన్న పండితులు ఖంగుతిన్నారు. అందులో ఒకడు ధైర్యంగా ముందుకొచ్చి నాకు ఐదు బంగారు మామిడిపళ్లు కావాలి. అందువల్ల నాకు ఐదు వాతలు పెట్టండని కోరాడు. కణకణమండే కొలిమిలోంచి ఎర్రగా కాలుతున్న ఇనుపచువ్వను తీసిన రామలింగడు ఆ పండితుడి వీపు మీద ఒక వాతపెట్టాడు. అది శరీరానికి అంటుకుపోయి చర్మం ఊడివచ్చింది. ఆ పండితుడు కిందపడి తన్నుకోవటం ప్రారంభించాడు. ఇది గమనించి మిగతా పండితులు 'మాకు నీ వాతలొద్దు, రాయలవారిచ్చే బంగారు మామిడిపళ్లొద్దు' అంటూ పరుగు లంకించుకున్నారు. తన ఎత్తు పారినందుకు రామలింగడు ఎంతో సంతోషించాడు.

పండితులు ఎంతసేపటికీ రాకపోయేసరికి రాయలవారు ఆగ్రహంతో ఊగిపోయారు. పండితులందర్నీ ఆస్థానానికి తీసుకురావాల్సిందిగా భటులను ఆజ్ఞాపించారు. వారు రాజాజ్ఞ ప్రకారం పండితుల్ని ఆస్థానానికి తీసుకొచ్చారు. సత్కారం కోసం ఎందుకు రాలేదంటూ రాయలవారు ప్రశ్నించగా...పండితులు జరిగిన విషయాన్ని చెప్పారు. రాయలవారు పట్టరాని కోపంతో రామలింగణ్ణి ఈడ్చుకురండంటూ భటులను ఆజ్ఞాపించారు. ఆస్థానంలోకి వచ్చిన రామలింగణ్ణి ఈ పని ఎందుకు చేశావంటూ ఆగ్రహంతో ప్రశ్నించారు. దానికి రామలింగడు 'అయ్యా...రాజ్యంలోని ప్రజలు వరదలొచ్చి తినటానికి తిండిలేక, కట్టుబట్టల్లేక అల్లాడుతున్నారు. ఆపద్కాలంలో ప్రజల్ని ఆదుకోవాల్సిన మీరు ఆపని చేయకుండా ఖజానాలోని డబ్బుల్ని వెచ్చించి పండితుల్ని సత్కరించటమేంటి? మీ తల్లిగారు మామిడిపళ్లు తినాలనే చివరి కోరిక తీరకుండా మరణించారు..నిజమే, కానీ పండితుల్ని సత్కరించినంత మాత్రాన మీ తల్లిగారి కోర్కె తీరదుకదా...విజ్ఞులైన మీరు ఆలోచించి ప్రజల డబ్బును వృధా చేయకుండా సత్కార్యాలకు ఉపయోగించండి. మీకు ఈ విషయం తెలియజెప్పాలనే ఉద్దేశంతోనే ఈ పనిచేశాను తప్ప మిమ్మల్ని అవహేళన చేయాలని కానీ, పండితుల్ని అవమానపరచాలనే ఉద్దేశం కానీ నాకులేదు, ఈ విషయంలో నేనేమైనా తప్పు చేస్తే శిక్షించండి' అని వినమ్రంగా సమాధానమిచ్చాడు. ఇది విన్న రాయలవారు రామలింగణ్ణి ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. తన తప్పిదం తెలుసుకున్నానని, ప్రజలకు కావాల్సిన బియ్యం, సరకులు అందజేసి వారిని ఆదుకుంటానని అభయమిచ్చారు. దుర్బుద్ధితో రాయలవారిని మోసం చేయాలని చూసిన పండితులు సిగ్గుతో తల దించుకున్నారు.

- పేదరాశి పెద్దమ్మ



బార్బీ నగలు

బార్బీ బొమ్మను ఇష్టపడని అమ్మాయిలుంటారా చెప్పండి. అలా చూడగానే ఇలా మనసు దోచేస్తాయివి. అందాకా ఎందుకు? 150 పైగా దేశాలలో ప్రతి సెకనుకు మూడు బార్బీ బొమ్మలు అమ్ముడుపోతున్నాయంటేనే వాటి క్రేజ్ ఏంటో తెలుస్తోందికదా. ఇదంతా చూశాక మర్గాక్స్ అనే డిజైనర్ బుర్రలో ఓ మెరుపులాంటి ఆలోచన వచ్చింది. బార్బీ బొమ్మతోనే నగలు ఎందుకు చేయకూడదు? అని. అంతే... ఇదిగో మీ కళ్ల ముందున్న వెరైటీ నగలు రూపుదిద్దుకున్నాయి. బార్బీ శరీరభాగాలే చెవి దిద్దులు, ఉంగరాలు, బ్రాస్‌లెట్లు, లాకెట్లుగా మార్కెట్లోకి దిగిపోయాయి. బార్బీ బొమ్మలను ఇష్టపడే అమ్మాయిలను వీటిని కొనకుండా, ధరించకుండా ఆపతరమా చెప్పండి!